News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in


# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 01 | సంచిక :339 | ఖమ్మం | గురువారం,జనవరి 18, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

సి కే న్యూస్ (సంపత్) జనవరి 17
తెలంగాణ రాష్ట్రంలో డీఎస్సీ నిర్వహిస్తారని గంపెడాశలతో ఎదురు చూసిన నిరుద్యోగుల ఆశలు గత ప్రభుత్వంలో అడియాశలయ్యాయి. ప్రాథమిక స్థాయి విద్యార్థులకు అన్ని సబ్జెక్టుల పాఠాలు చెప్పేవారు అంటే సెకండరీ గ్రేడ్ టీచర్లు భాషా పండితులు ఆయా సబ్జెక్టులకు ప్రత్యేకంగా చెప్పే స్కూల్ అసిస్టెంట్లు పీఈటీలు ఇలా వివిధ రకాల టీచర్లు డీఎస్సీ ద్వారానే ఎంపిక అవుతారు. అత్యంత కీలకమైన డీఎస్సీ పరీక్షను తెలంగాణ ప్రభుత్వం గత పదేళ్ళలో ఒక్కసారి కూడా నిర్వహించలేదు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పదమూడు వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పి చివరికి 5089 పోస్టుల భర్తీకి మొగ్గుచూపింది. కనీసం ఆ పోస్టుల భర్తీకైనా పరీక్షలు నిర్వహిస్తారని అనుకున్నా ప్రభుత్వ నిర్లక్ష్యంతో వాటిని నిర్వహించలేకపోయింది.దీంతో నిరుద్యోగ అభ్యర్థులు విసిగిపోయారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు కొత్త ప్రభుత్వం అయినా కొత్త మెగా డీయస్సీ నిర్వహిస్తుందని అభ్యర్థుల ఆశలు పెట్టుకున్నారు.






# సీఎం గారు... మెగా డియస్సీపై దృష్టి సారించరు!!

## నిరుద్యోగులను నిండా ముంచిన గత ప్రభుత్వం
## కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ ఎన్నికల కోసమే
## ప్రభుత్వ కొలువుల కోసం పడిగాపులు ఇంకెన్నాళ్ళు

వివరాలు 2లో..

## మనం ఇంట్లో కూసున్నా.. ప్రజలే రమ్మని పిలుస్తరు



### ఓటమికి బలమైన కారణాలు అక్కర్లేదు
### సోషల్ మీడియాలో దుష్ప్రచారం చాలు
### కాంగ్రెస్ హామీలు అమలు చేయలేదు
### మన బడ్జెట్ కు మించి హామీలిచ్చారు
### మాజీ మంత్రి హరీశ్ రావు

సీకే న్యూస్ హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు మందు ఇచ్చిన హామీలు నెరవేర్చడం సాధ్యం కాదని, ప్రజలు తిరగబడే రోజు దగ్గరలోనే ఉన్నదని మంత్రి హరీశ్ రావు అన్నారు. అప్పుడు ప్రజలే తమను రమ్మని పిలుస్తారని చెప్పారు. నాగర్ కర్నూల్ లోక్ సభ సన్నాహా క సమావేశంలో

వివరాలు 2లో..

# అవసరమైతే ఫీల్డ్ విజిట్

## ధరణి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం
## మార్పులు, చేర్పులపై 22న మూడో మీటింగ్
## అన్ని అంశాలపై ప్రభుత్వానికి నివేదికి ఇస్తం
## ధరణి కమిటీ సభ్యుడు కోదండరెడ్డి




సీకే న్యూస్ హైదరాబాద్ : ధరణి కారణంగా భూసమస్యలు పెరిగాయని, వాటికి శాశ్వత పరిష్కారం చూపే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని కిసాన్ కాంగ్రెస్ కమిటీ జాతీయ ఉపాధ్యక్షుడు, ధరణిపై ఏర్పాటైన కమిటీ సభ్యుడు కోదండరెడ్డి చెప్పారు. ఇవాళ సచివాలయంలో ధరణిలో పోర్టల్, రైతులకు కలుగుతున్న ఇబ్బందులపై కమిటీ రెండో సమావేశం జరిగింది.
ప్రధానంగా గ్రామాల్లోని సామాన్య రైతులు ధరణి విషయంలో పడుతున్న ఇబ్బందుల పరిష్కారం చూపడంపై కమిటీ దృష్టి సారించిందని కోదండ రెడ్డి చెప్పారు. ఎంతకూ తెగని భూముల పంచాయితీ విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే దానిపైనా త్వరలోనే కమిటీ ప్రభుత్వానికి పలు సూచనలు చేయనుందన్నారు. ధరణి సాఫ్ట్ వేర్ ఏమిటి? ధరణిలో ఇప్పటి వరకు జరిగిన మార్పులు, చేర్పులపైనా కమిటీ సమగ్రంగా రిపోర్ట్? తెప్పించుకొని ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందన్నారు. భవిష్యత్తులో సమస్యలు రాకుండా ఉండేందుకు క్షేత్ర స్థాయిలో

వివరాలు 2లో..

## నేటి నుంచి దశలవారీగా రైతులకు రైతుబంధు నిధులు అందిస్తాం

- రైతుబంధుపై రేవంత్ రెడ్డి నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది: శుభవార్త చెప్పిన తుమ్మల
- రెండు లక్షల రైతుల రుణమాఫీని దశలవారీగా ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడి
- తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికీ తెలిసిందేనంటూ వ్యాఖ్య



సీకే న్యూస్ హైదరాబాద్ :వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు శుభవార్త చెప్పారు. రైతుబంధు కోసం లక్షలాది మంది రైతులు వేచి చూస్తున్నారు. ఈ నేపథ్యంలో తుమ్మల ఊరట కలిగించే విషయాన్ని చెప్పారు. తుమ్మల ఈ రోజు నిజామాబాద్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... రైతుబంధు నిధుల విడుదలకు ముఖ్యమంత్రి

వివరాలు 2లో..

# సీఎం గారు ... మెగా డియస్సీపై దృష్టి సారించరు!!..

**హామీలు ముందుకు - పరీక్షలు వెనక్కి:**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే మెగా డీఎస్సీకి ఆమోదం తెలుపుతామని టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్నారు.గత ప్రభుత్వం 5089 టీచర్ పోస్టులకు టీఆర్టీ నోటిఫికేషన్ జారీ చేసింది. నాలుగు లక్షల మంది అభ్యర్థులు గత ఆరేళ్లుగా టీచర్ పోస్టుల కొరకు ఎదురు చూస్తుంటే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పదమూడు వేల టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేస్తామని సాగదీస్తూ ఎన్నికల ముందు కేవలం 5089 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు.పోస్టులు పెంచాలని అభ్యర్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు ధర్నాలు చేసినా ప్రభుత్వం స్పందించకుండా పరీక్ష తేదీలు కూడా ప్రకటించి నవంబరు 20 నుండి 30 వరకు పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.కానీ అంతలోనే ఎన్నికల కోడ్ రావడం ఎన్నికలు నవంబరు 30న ఉండడంతో అభ్యర్థుల డిమాండ్ మేరకు పరీక్షలు వాయిదా పడ్డాయి. ఇక ఫిబ్రవరిలో పరీక్షలు నిర్వహించాలని అనుకున్నా ఇంతవరకూ తేదీలు ఖరారు కాలేదు. ఈలోపు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి అధికారంలోకి రావడంతో డీఎస్సీ పై తిరిగి ఆశలు చిగురించాయి.అప్పట్లో కాంగ్రెస్ నాయకులు మెగా డిఎస్సి వేయాలని కేసీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పుడు అధికారంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం రావడంతో 5089 పోస్టులకు వెలువడ్డ నోటిఫికేషన్ ఆపి ఇరవై వేల టీచర్ పోస్టులు జత చేసి మెగా డీఎస్సీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే లక్షా డెబ్బైఐదు వేలమంది అభ్యర్థులు ఫీజులు చెల్లించారని అందుకే రీ నోటిఫికేషన్ జారీ చేస్తే అప్పుడు అప్లై చేయని అభ్యర్థులు కూడా అప్లై చేస్తారని ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుందని ఎన్నికల హామీ కూడా నెరవేర్చినట్టు ఉంటుందని నిరుద్యోగ అభ్యర్థులు విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు. గత పదేళ్లుగా నిరుద్యోగుల కోసం నాయకులు ఇచ్చిన ఏ హామీ కూడా నెరవేరలేదు.అయినా సందర్భం వచ్చిన ప్రతిసారీ నాయకుల నుండి కొత్త కొత్త హామీలు వస్తూనే ఉన్నాయి. కానీ పరీక్షల నిర్వహణ మాత్రం మరుగున పడిపోతుంది. ఈసారైనా డీఎస్సీ నిర్వహిస్తే నిరుద్యోగుల పదేళ్ల నిరీక్షణకు తెరపడుతుంది.

**ప్రభుత్వాలు మారినా పోస్టుల లెక్క తేలట్లే:**

ఒకవైపు మెగా డీఎస్సీ కోసం అభ్యర్థులు చకోర పక్షుల్లా ఎదురు చూస్తుంటే ఇంకోవైపు అసలు టీచర్ పోస్టులు ఎన్ని అనే విషయంలో ఇంకా సందిగ్ధం వీడడం లేదు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక రకమైన లెక్కలు చెబితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లెక్కలు మరోలా ఉన్నాయి.గత ప్రభుత్వం ఒక సందర్భంలో పదమూడు వేల ఖాళీలు భర్తీ చేస్తామని చెప్పింది. విద్యాశాఖ తొమ్మిది వేలకు పైగా ఖాళీలు చూపిస్తే చివరకు ఐదువేల పైచిలుకు పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు పదివేల ఉద్యోగాలు భర్తీ చేయనుందంటూ వార్తలు వస్తున్నాయి.అయితే వాస్తవానికి మొత్తంగా తెలంగాణలో ఇరవై వేలకు పైగా ఖాళీలు ఉన్నట్టు విద్యా శాఖ ఉన్నతాధికారుల అంచనా వేస్తున్నారు. 2023 ఆగస్టు వరకూ ఉన్న ఖాళీల ఆధారంగా గతంలో 5,089 పోస్టులకు నోటిఫికేషన్ వేసినట్టు చెప్పారు. వాస్తవానికి అప్పట్లో విద్యాశాఖ మంత్రివర్గ ఉపసంఘానికి ఇచ్చిన నివేదిక ప్రకారం 9,370 పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. అయితే తెలంగాణలో అనుమతి ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు ఒక లక్షా ఇరవై రెండు వేలు ఉండగా ప్రస్తుతం ఒక లక్షా మూడు వేల మంది విధులు నిర్వర్తిస్తున్నారు. మరి కొత్త ప్రభుత్వం ఎన్ని వేల పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తుందో చూడాలి.

**వయోపరిమితి పెంపుపై ప్రభుత్వ నిర్ణయం ఎలా ఉండబోతోంది**

నిరుద్యోగ అభ్యర్థుల గరిష్ఠ వయోపరిమితి ప్రస్తుతం 44 సంవత్సరాలుగా ఉంది. ఎస్సీ ఎస్టీ బీసీ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు అయిదేళ్లు సడలింపు వర్తిస్తుంది. దివ్యాంగులకు పది సంవత్సరాల సడలింపు ఉంటుంది. కానీ గత తొమ్మిది సంవత్సరాల నుండి ఉద్యోగ నోటిఫికేషన్ల జాప్యం వల్ల వయోపరిమితిని పెంచినా చాలా మంది నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగం అందని ద్రాక్షగా మారనుంది. ఎన్నికల ముందు ఉద్యోగాల జాతర అని నానా హడావిడి చేసిన గత ప్రభుత్వం లీకేజీలతో నోటిఫికేషన్ ఆలస్యం కావడం వల్ల కొంతమంది నిరుద్యోగులు వయోపరి మితికి దూరమయ్యారు.ఇప్పుడున్న కొత్త ప్రభుత్వంలో ఉద్యోగాలకు నోటిఫికేషన్లు వస్తాయన్న ఆశతో ఉన్న నిరుద్యోగులు వయోపరిమితి పెంచుతారా లేదా అని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.అంతేకాకుండా బడి లేని ఊరు ఉండకూడదు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలతో ఉపాధ్యాయ నియామకాల సంఖ్య ఇంకా పెరగవచ్చుననే ఆశ అభ్యర్థుల్లో మొదలైంది.గత డీఎస్సీకి తెలంగాణ నుంచి లక్షా డెబ్బై రెండు వేల మంది పోటీ పడ్డారు.ఈసారి ఆ సంఖ్య పెరిగే అవకాశం ఉంది.ఈ విషయంలో ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై వేలమంది నిరుద్యోగుల జీవితాలు ఆధారపడి ఉన్నాయి.

# ఇండియాలోని పురాతన రామాలయాలు ఇవే...



అయోధ్యలో పునర్నిర్మించిన రామ మందిర ప్రారంభోత్సవం జనవరి 22న జరగబోతోంది. భారత దేశ వ్యాప్తంగా పురాతన రామాలయాలు చాలా ఉన్నాయి. అందులో ప్రధానమైన ఎనిమిది శ్రీరాముడి ఆలయాల గురించి తెలుసుకుందాం..

వాల్మీకి రామాయణం, మొల్ల రామాయణం, కంబ రామాయణం, తుసిదాస్ రామచరిత మానస్ - ఇలా భారతీయ ఇతిహాస కావ్యమైన రామాయణం మూడు వందల వెర్షన్లు ఉనికిలో ఉన్నాయి. కథా కథనం ఎలా ఉన్నా.. రాముడు నెలకొల్పిన విలువలను ఒకేలా ఆయా కావ్యాలు వివరించాయి. జనవరి 22 న అయోధ్యలో నిర్మించిన రామ మందిరం లో బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ వేడుకను జరుపుకోవడానికి భారతీయులు సన్నద్ధమవుతున్నారు.

**అయోధ్యలో..**

అయోధ్య )లో కొత్తగా నిర్మించిన రామ మందిరంలో బాల రాముడి 'ప్రాణ ప్రతిష్ఠ' కార్యక్రమం సమీపిస్తున్న తరుణంలో.. భారతదేశంలో అంతగా ప్రసిద్ధి చెందిన ఎనిమిది రామాలయాల వివరాలు ఇక్కడ ఉంది. వాటిలో ఆంధ్ర ప్రదేశ్ లోని ఒంటిమిట్ట రామాలయం కూడా ఉంది.

**కోదండరామ ఆలయం -... ఒంటిమిట్ట, ఆంధ్ర ప్రదేశ్**

కోదండరామ దేవాలయం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం, కడప జిల్లా, వొంటిమిట్ట మండలం, వొంటిమిట్ట పట్టణంలో ఉంది. పూర్వ నిషాద వంశానికి చెందిన దొంగలు వొంతుడు, మిట్టుడు రామ భక్తులుగా మారి ఈ ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయం వారి భక్తికి నిదర్శనంగా నిలుస్తుంది.

**సీతారామ చంద్రస్వామి దేవస్థానం, భద్రాచలం, తెలంగాణ**

సీతారామ చంద్రస్వామి దేవాలయం తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా భద్రాచలం మండలం భద్రాచలం పట్టణంలో ఉంది. 17 వ శతాబ్దం నాటి సంకీర్తనాచార్యులు శ్రీరామదాసుగా పేరు పొందిన కంచర్ల గోపన్న జీవితంతో ఈ ఆలయ నిర్మాణం ముడిపడి ఉంది. 17 వ శతాబ్దం రెండవ భాగంలో కంచర్ల గోపన్న భద్రాచలం తహశీల్దార్ గా ఉన్నపుడు ప్రభుత్వానికి తెలియకుండా ఈ ఆలయ నిర్మాణం కోసం ప్రభుత్వ ఖజానాకు సంబంధించిన ధనాన్ని ఉపయోగించారని గోల్కొండ లోని ఒక చెరసాలలో ఇతనిని బంధించారు. కంచర్ల గోపన్న భక్తికి మెచ్చిన శ్రీరాముడు చెరసాల నుండి విడిపించేందుకు గోల్కొండ సంస్థానాదీశుడైన సుల్తాన్ కు దివ్య రూపంలో కనిపించి, గోపన్నను విడుదల చేయమని ఆలయ నిర్మాణానికి వెచ్చించిన మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ సొమ్మును చెల్లించాడని చారిత్రక కథనం. బందీఖానా నుండి విడుదలైన గోపన్న శ్రీరాముని కీర్తిస్తూ తెలుగులో అనేక సంకీర్తనలను రచించాడు. అప్పటి నుండి గోపన్నను రామదాసు అని పిలుస్తుండేవారు. భద్రాచలం, విజయనగరం ప్రాంతాలకు రామాయణంతో దగ్గర సంబంధమున్నట్లు రామాయణ గ్రంథాల ద్వారా తెలుస్తుంది

**ఎరి-కథా రామర్ ఆలయం- ...మధురాంతకం, తమిళనాడు**

తమిళనాడులోని మధురాంతకంలో ఉన్న ఎరి-కథా రామర్ ఆలయం రామాయణ కథనంలో ప్రాముఖ్యతను కలిగి ఉంది. లంకలో రావణాసురుడిని వధించిన తరువాత, శ్రీరాముడు, సీతా లక్ష్మణులతో కలిసి పుష్పక విమానంలో అయోధ్యకు తిరిగి వెళ్ళే సమయంలో మధురాంతకంలో కొద్ది సేపు ఆగారని భక్తులు విశ్వసిస్తారు.

**రామ్ తీర్థ్ ఆలయం...- అమృత్ సర్, పంజాబ్**

పంజాబ్ లోని అమృత్ సర్ లో ఉన్న రామ్ తీరథ్ ఆలయం రాముడు, సీత కుమారులైన లవ, కుశుల జననానికి సంబంధించినది. ఈ ఆలయం దాని పురాతన బావికి ప్రసిద్ధి చెందింది. ఆ బావిలోని నీటికి ఔషధ శక్తులు ఉన్నాయని నమ్ముతారు. గర్భిణిగా వచ్చిన సీతాదేవికి వాల్మీకి మహర్షి ఆశ్రయం కల్పించిన ప్రదేశం కూడా ఇదేనని విశ్వసిస్తారు.

శ్రీరామస్వామి దేవాలయం... త్రిస్సూర్ జిల్లా , త్రిప్రయార్ ,కేరళ

కేరళలోని త్రిస్సూర్ జిల్లా, త్రి ప్రయార్ లో ఉన్న త్రిప్రయార్ శ్రీ రామస్వామి దేవాలయంలో కృష్ణుడు ఆరాధించిన శ్రీరాముడి విగ్రహం ఉంది. దశరథ మహారాజు నలుగురు కుమారులైన రామ, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులకు ఉన్న నాలుగు దేవాలయాల్లో ఈ ఆలయం మొదటిది.

**కోదండ రామాలయం-... చిక్ మగళూరు, కర్నాటక**

కర్నాటకలోని చిక్కమగళూరు జిల్లా హీరేమగళూరులో కొలువై ఉన్న కోదండరామస్వామి ఆలయం స్కంద పురాణం లో ఉన్న ఒక విశిష్ట సంఘటనతో ముడిపడి ఉంది. స్కంద పురాణం ప్రకారం, శ్రీరాముడు సీతామాతను వివాహం చేసుకున్నప్పటి భంగిమలో పరశురాముడికి దర్శనం ఇస్తాడు.

**రామ్ రాజా టెంపుల్... - ఓర్చా, మధ్యప్రదేశ్**

మధ్యప్రదేశ్ లోని ఓర్చాలో ఉన్న రామ్ రాజా టెంపుల్, రాజ ప్రసాదం సెట్టింగ్ లో రాముడిని రాజుగా ఆరాధించే ఏకైక ఆలయంగా ప్రత్యేకమైనది. ఇక్కడ శ్రీరాముడు మహారాజుగా దర్శనమిస్తాడు. మహారాజులకు ప్రతీ రోజు ఇచ్చే గార్డ్ ఆఫ్ హానర్ కూడా ఇక్కడ నిర్వహిస్తారు. ఈ ఆలయంలోని శ్రీరాముడి విగ్రహం పద్మాసనంలో కూర్చొని ఖడ్గం, కవచం పట్టుకొని ఉన్నట్టు కనిపిస్తుంది.

**శ్రీ విజయరాఘవ పెరుమాళ్ ఆలయం- ...కాంచీపురం జిల్లా, తిరుప్పుకుళి, తమిళనాడు**

తమిళనాడు, కాంచీపురం జిల్లా, తిరుప్పుకుళిలో ఉన్న ఈ ఆలయం విష్ణువుకు అంకితం చేయబడిన 108 దివ్యదేశాలలో ఒకటి. గర్భగుడి లోపల, విజయరాఘవ పెరుమాళ్ ఒడిలో జటాయువును చిత్రీకరించారు. ఈ ప్రదేశంలోనే శ్రీరాముడు తనకు సీతాదేవి వివరాలను చెప్పిన జటాయువుకు అంతిమ సంస్కారాలు చేసినట్లుగా భక్తులు విశ్వసిస్తారు.

## అవసరమైతే ఫీల్డ్ విజిట్

- మొదటి పేజి తరువాయి

పర్యటనలు చేసి పరిష్కార మార్గాలు కనుగొంటామని అన్నారు.
సోమవారం రోజున కమిటీ మూడో సమావేశం సీసీఎల్ ఏ ఆఫీసులో జరుగుతుందని, ఆ రోజు తాము తీసుకోబోయే చర్యలపై వెల్లడిస్తామని కోదండరెడ్డి తెలిపారు. సమావేశంలో ధరణి కమిటీ కన్వీనర్‌గా భూ పరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ , మాజీ ఐఏఎస్ రేమండ్ పీటర్, భూ చట్టాల నిపుణుడు సునీల్, విశ్రాంత స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ, ఏపీలకు ఐపీఎస్ ల కేటాయింపు




:ఇరు తెలుగు రాష్ట్రాలకు కొత్త ఐపీఎస్ అధికారులను కేటాయిస్తూ కేంద్ర హోం శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు ఆరుగురు, ఏపీకి ముగ్గురు అధికారులను కేటాయించారు. వీరంతా 2022 బ్యాచ్ కు చెందినవారు. తెలంగాణకు కేటాయించిన ఐపీఎస్ అధికారుల్లో సాయి కిరణ్, రాహుల్ కాంత్, రుత్విక్ సాయి, మంధారే సోహం సునీల్, ఆయేషా ఫాతిమా, మనన్ భట్ ఉన్నారు. ఏపీకి కేటాయించిన అధికారుల పేర్లపై స్పష్టత రావాల్సి ఉంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీలో పర్యటించినప్పుడు కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలిశారు. తెలంగాణకు అదనంగా ఐపీఎస్ అధికారులను కేటాయించాలని ఈ సందర్భంగా అమిత్ షాను రేవంత్ కోరారు.

## నేటి నుంచి దశలవారీగా రైతులకు రైతుబంధు నిధులు అందిస్తాం

- మొదటి పేజి తరువాయి

**రేవంత్ రెడ్డి నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు. రేపటి నుంచి దశలవారిగా రైతులకు నిధులు అందిస్తామని, ఈ నెలాఖరులోగా అందరికీ ఇస్తామని స్పష్టం చేశారు.** అలాగే రెండు లక్షల రైతుల రుణమాఫీని దశలవారీగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు.
తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికీ తెలిసిందేనని... అయినప్పటికీ రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతాంగ సంక్షేమం కోసం కృషి చేస్తోందన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యవసాయానికి పెట్టింది పేరు అన్నారు. నేటికీ ఎన్టీఆర్ తనకు ఆదర్శప్రాయుడన్నారు. రైతుల సంక్షేమం కోసం ఎన్టీఆర్ ప్రజల్లో చైతన్యాన్ని తీసుకు వచ్చారని కితాబిచ్చారు.

## మనం ఇంట్ల కూసున్నా.. ప్రజలే రమ్మని పిలుస్తరు

- మొదటి పేజి తరువాయి

ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం లో ప్రభుత్వాలు మారడానికి బలమైన కారణాలు ఉండనక్కర్లేదని, సోషల్ మీడియా దుష్ప్రచారాలు చాలని అన్నారు. ప్రభుత్వాలు మారడం కొత్తేమీ కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వరుసగా పదేండ్లు పాలించిన సందర్భాలు చాలా అరుదని చెప్పారు. ఐదేళ్ల లోపే ప్రజావ్యతిరేకత ను మూట గట్టుకుని ఇంటికి పోయిన కాంగ్రెస్ ప్రభుత్వాలే ఈ దేశం లో ఎక్కువన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావాలంటే ఏడాదికి మూడున్నర లక్షల కోట్ల రూపాయలు కావాలని, తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2.90 లక్షల కోట్లని అన్నారు. బడ్జెట్ కు మించి హామీలు ఇచ్చారని విమర్శించారు. అధికారం ఎలాగూ రాదనుకొని అరచేతిలో వైకుంఠం చూపేలా మేనిఫెస్టో రాశారని అన్నారు. కర్ణాటక లో 5 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కుడితిలో పడ్డ ఎలుకలా మారిందని విమర్శించారు.

5 గ్యారంటీల అమలుకు డబ్బులు లేవని కర్ణాటక ఆర్థిక సలహాదారు బసవరాజ్ రాయరెడ్డి మొన్న మీడియా తో చెప్పారన్నారు. ఆ గ్యారెంటీలన్నీ అమలు చేస్తే కర్నాటక ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుందని చెప్పారు. మన దగ్గర కూడా గ్యారెంటీలపై కాంగ్రెస్ నేతలు చావు వార్త చెప్పే రోజు ఎంతో దూరం లేదన్నారు. ఇంకా వంద రోజులు కాలేదు కదా అని ఆగుతున్నామని, లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చీల్చి చెండాడే వాళ్ళమని హరీశ్ రావు అన్నారు.

## కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని కలిసిన వలిగొండ మండలం మహిళా నాయకురాలు గంధ మల్ల మల్లమ్మ, బాలయ్య.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 17: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామానికి చెందిన మండలం మహిళా నాయకురాలు గంధమల్ల మల్లమ్మ ఈరోజు బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకొని పుష్పమాల తో శాలువతో సన్మానం చేసిన్నారు. భువనగిరి ఖిల్లా పై 40 ఏళ్ల చరిత్ర తిరగరాసి కాంగ్రెస్ జెండా ఎగరవేసిన కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు అభినందనలు తెలిపినారు.

## జనతా టీవీ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం....



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) సెప్టెంబర్ 17 :** జనతా టీవీ 2024 క్యాలెండర్ ని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో బుధవారం రోజున వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు.అనంతరం జనతా టీవీ యాజమాన్యానికి మరియు రిపోర్టర్లకు శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనతా టీవీ స్టాఫ్ రిపోర్టర్ మొహమ్మద్ షానూర్, సీనియర్ పాత్రికేయులు చిన్న బత్తిని మత్యాస్,రిపోర్టర్ రషీద్,పాషా మరియు భువనగిరి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,కాంగ్రెస్ నాయకులు ముత్తు తదితరులు పాల్గొన్నారు.

## స్వీట్ కార్న్ మొక్కజొన్న తో ఎంతో ఆరోగ్యం



**సి కే న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 17**: మెదక్ మున్సిపల్ లో రోడ్డుమీద బుధవారం మధ్యాహ్నం చందాయిపేట సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గారు షాపింగ్ పూర్తి చేసుకొని తన సొంత గ్రామానికి తన ఇంటికి వెళ్తున్న సమయంలో రోడ్డుమీద ముందు కంకులు అమ్ముతున్న ఓ అమ్మ దగ్గరకు వెళ్లి, నీ పేరు ఏంటి, ఊరు ఏంటి, ఒక్క కంకి ఎంత, రోజుకు ఎన్ని కంకులు అమ్ముతావు, ఎంతా లాభం వస్తుంది అని అడిగి తెలుసుకున్నారు.అ తరువాత సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ కంకులు తీసుకొని తినుకుంటూ అక్కడ ఉన్న అమ్మతో ముచ్చటించారు.తప్పకుండా ఇలా ఎక్కడ కంకులు అమ్మిన అమ్మ దగ్గర కానీ ఎవరి దగ్గరైనా సరే మనం కంకులను కొనుక్కొని వాళ్లకు కొద్దిగా సహాయ పడదాం.కంకులను రెండు విధాలుగా ఉపయోగించుకోవచ్చు ఒకటి గారెలకు రెండోది కాల్చుకొని తింటే ఆరోగ్యానికి కూడా మంచిది.

## మాజీ బ్లాక్ అధ్యక్షులు కూర లక్ష్మయ్య ప్రథమ వర్ధంతి...

**నివాళులర్పించిన పలువురు నాయకులు..**



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 17 :** మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్వర్గీయ కూర లక్ష్మయ్య ప్రథమ వర్ధంతి నీ జిల్లా కేంద్రంలోనీ ఎమ్మెన్నార్ గార్డెన్స్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుల తో పాటు వివిధ పార్టీలకు చెందిన వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ వు స్వర్గీయ కూర లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటనీ అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ పలు పార్టీలకు చెందిన ఇట్టబోయిన గోపాల్ కొత్త సాంబశివమూర్తి కుమార్ సత్యనారాయణ యాక్స్ బాలరాజ్ కొత్త బాలరాజ్ తాడూరు నరసింహ డాకూరి జయకర్ పుమార్ సత్యనారాయణ లతో పాటు కుటుంబ సభ్యులు కూర బసవేశ్వర్ కూర జగదీష్ కూర నాగేందర్ కూర సాయికుమార్ వెంకటేష్ కుర సిద్దు కూర శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభు భవాని. జాతరలో పాల్గొన్న మాజీ ఎ ప్డి సి వంటేరు ప్రతాపరెడ్డి



**C K న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్:** మెదక్ జిల్లా తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ రామప్ప గుట్టపై వెలసిన స్వయంభు శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి , ఇస్లాంపూర్ గ్రామ సర్పంచ్ సుకన్య రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ సంతోష్ రెడ్డి , ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో జాతర ఉత్సవాలు పండితుల సమక్షంలో దేవాలయంలో మంత్రోచ్ఛల మధ్య పూజలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు తాజా మాజీ ఎప్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి , జడ్పిటిసి రాణి సత్యనారాయణ గౌడ్, బిజెపి నాయకులు మురళీధర్ యాదవ్, జర్నలిస్టు గడ్డం ప్రశాంత్ కుమార్ రాజకీయ ప్రముఖులు , ప్రజాప్రతినిధులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి పండితుల మంత్రోత్సవాలు ఉత్సవాల మధ్య స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఇస్లాంపూర్ గ్రామస్తులు ఆలయం చుట్టూ బండ్ల ఊరేగింపు, స్వామివారి ప్రసాదం బెల్లం పంచడం స్వామివారి సేవ పల్లకి , రథోత్సవం, షావా భక్తి మార్గంతో చూపరులను ఆకట్టుకున్నయీ. చుట్టుపక్కల మండలాల గ్రామస్తులు ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇస్లాంపూర్ సర్పంచ్ సుకన్య రమేష్, ఆలయ కమిటీ చైర్మెన్ సురేందర్ రెడ్డి , జర్నలిస్టు గడ్డం ప్రశాంత్ కుమార్ ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రామప్ప గుట్టపై రామలింగేశ్వరుడు, సీతారామాంజనేయ స్వామి దేవాలయం, ఆంజనేయస్వామి, నవగ్రహ స్వామి, దుర్గామాత దేవతలు కొలువై ఉన్నారని, భక్తులకు కొంగు బంగారమై కోరిన కోరికలు నెరవేర్చుతున్నారని గత సంవత్సరాల నుండి ఈ ఆలయం ఎంతోమంది ఋషులు ఇక్కడ తపస్సు చేశారని గత సంవత్సరం నుండి ఆలయం ప్రసిద్ధి చెందిందని సర్పంచ్ సుకన్య రమేష్, ఆలయ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ తాళ్ల ముత్యాలు మృతి





**తాళ్ల ముత్యాలు మృతికి నివాళులు అర్పించిన సిపిఎం.**

**పార్టీ పట్ల అచంచల విశ్వాసం కలిగిన కార్యకర్త తాళ్ల ముత్యాలు..**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 17:** సిపిఎం సీనియర్ పార్టీ సభ్యులు కుర్రాజులగుట్ట శాఖ మాజీ సెక్రటరీ కామ్రేడ్ తాళ్ల ముత్యాలు గుండె పోటుతో మరణించారు. కామ్రేడ్ తాళ్ల ముత్యాలు మృతదేహంపై సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కామ్రేడ్ తాళ్ల ముత్యాలు సిపిఎం పార్టీ పట్ల అచంచల విశ్వాసంతో పనిచేసిన కార్యకర్త అని అన్నారు. ఆమె మృతి పార్టీకి, ఆమె కుటుంబానికి తీవ్రమైన లోటని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి, పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, నాదెళ్ల లీలావతి,పట్టణ కమిటీ సభ్యులు నకిరికంటి నాగరాజు, ఉస్తేల జ్యోతి, డి. సీతా లక్ష్మి, కుంజా శ్రీనివాసరావు, కొర్రజులగుట్ట శాఖా కార్యదర్శి కాపుల లక్ష్మి, ఏఎంసీ కాలనీ శాఖ కార్యదర్శి అల్లాడ సత్యవతి, రాజుపేట శాఖ కార్యదర్శి కాకా రమణ, కెవిపిఎస్ నాయకులు కాపుల దుర్గారావు, రమ, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు...

## వనపర్తి జిల్లా కలెక్టరేట్ లో “మంత్రి జూపల్లి కృష్ణారావు” సమీక్ష సమావేశం



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



వనపర్తి జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయంలో జిల్లా అధికార యాంత్రాంగంతో బుధవారం మంత్రి జూపల్లి కృష్ణారావు ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు అనంతరం మంత్రికి స్వాగతం పలికిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు . ఈ సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ యావత్ తెలంగాణ ప్రజలు సంఘటితమై ఉద్యమించడం వల్ల , అమరుల త్యాగాల పునాదులపై ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించిన అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. శాంతి యుతంగా ఉద్యమించి , రాష్ట్రాన్ని సాధించుకుని ప్రపంచానికి, దేశానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆదర్శంగా నిలిచారు అనీ ఆయన మాట్లాడుతూ అన్నారు అయితే గత పదేండ్లలో అనుకున్న ప్రగతిని సాధించలేకపోయాం. అన్ని రంగాల్లో పురోగతి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన జరగలేదు. అందుకే తెలంగాణ ప్రజలు తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో కొలుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తున్నారు అందుకే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యల పరిష్కారంలో, ఆలోచన విధానంలో, పని విధానంలో, భాద్యతల నిర్వర్తించడంలో స్పష్టమైన మార్పు కనబడాలి ప్రజలకు న్యాయం జరగాలని జిల్లా అధికారులకు మంత్రి జూపల్లి దిశానిర్దేశం చేశారు మనం ప్రజా సేవకులం మాత్రమే అని ఆయన అన్నారు అధికారులు ప్రజలను గుర్తించాలి సమస్యలు విన్నవించుకోవడానికి వచ్చిన ప్రజలతో మర్యాదగా మసలుకోవాలని మంత్రి హితవు పలికారు. అంతిమంగా ప్రజల చేత శేభాష్ అనిపించుకునేలా అధికారులు పని తీరు ఉండాలని చెప్పారు వేసవి కాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ఇప్పటి నుంచే ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఆయన ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అనుచరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ షర్మిల కుమారుడి వివాహానికి ఎమ్మెల్యే మట్టాను ఆహ్వానించిన మాజీ జెడ్పీ చైర్మన్ గడిపల్లి.



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్:** ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కుమారుడు, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి మనవడు వైయస్ రాజారెడ్డి వివాహము ఫిబ్రవరి 17న రాజస్థాన్ రాష్ట్రంలో జరుగునున్న సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ని మాజీ ఖమ్మం జిల్లా పరిషత్ చైర్మన్ గడిపల్లి కవిత వైఎస్ షర్మిల తరపున పెండ్లి శుభలేఖను అందజేసి తప్పకుండా వివాహ కార్యక్రమానికి విచ్చేసి నూతన వధూవరులు రాజారెడ్డి, ప్రియా దంపతులను ఆశీర్వదించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ తెలంగాణ వైయస్సార్ పార్టీ సత్తుపల్లి మండల అధ్యక్షుడు శ్రీరామ వెంకటేశ్వరరావు, శ్రీరాముల వెంకటేశ్వర్లు, శ్రీరాముల జానకి రామాచారి తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం లో నూతన కరెంటు స్తంభాలను నెల కోల్పిన సర్పంచ్



**న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 17 :** .శంకరంపేట్ మండల్ రుద్రారం గ్రామంలో స్థానిక నూతన స్తంభాలను కల్పించినందుకు.డి ఈకి ఏఈకి కృతజ్ఞతలు తెలిపిన స్థానిక సర్పంచ్ మంచాల లక్ష్మణ్ చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో కరెంటు స్తంభాలను స్థానిక సబ్ స్టేషన్ నుండి ఎస్సీ కాలనీ లో పాటు అత్యవసరం ఉన్నచోట కరెంటు స్తంభాలను గత మూడు సంవత్సరాల నుండి స్థానిక సర్పంచ్ మంచాల లక్ష్మణ్ డిఈ గారితో సంప్రదించగా ఏఈ గారి సహకారంతో స్థానిక కాంటాక్ట్ శ్రీనివాస్ గౌడ్ గారి సమక్షంలో నేడు కరెంటు స్తంభాలను నెలకొల్పడం జరిగింది సుమారు 18 కరెంటు స్తంభాలను వచ్చినందుకు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు ఈడీ గారిని డి గారిని ఏఈ గారిని అభినందించారు.

# విద్యార్థిని, విద్యార్థులకు చదువుతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 17:**ఐటిడిఏ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడప బడుతున్న తెలంగాణ ఏకలవ్య మోడల్ స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు చదువుతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ అన్నారు. బుధవారం నాడు ఐటీడీఏ సమావేశం మందిరంలో ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు, ఏకలవ్య మోడల్ పాఠశాలల్లో చదువుతున్న గిరిజన విద్యార్థిని ,విద్యార్థులకు చక్కటి విద్యతో పాటు వారికి ఆశ్రమ పాఠశాల, గురుకుల పాఠశాలల పిల్లలతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు యూనిఫామ్ కుట్టుటకు ఇప్పించడం కొరకు టెండర్ల ద్వారా గురుకులం ఆర్ సి ఓ వెంకటేశ్వర రాజు మరియు కమిటీ సభ్యుల సమక్షంలోఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఈరోజు నిర్వహించిన టెండర్లలో కమిటీ సభ్యుల సమక్షంలో తక్కువ రేటు కోడ్ చేసిన ఏజెన్సీలకు ఈ సామానులు సరఫరా చేసే బాధ్యత అప్పగించడం జరిగిందని అన్నారు. మొత్తం ఎనిమిది ఏకలవ్య మోడల్ పాఠశాలలో చదివే పిల్లలకు ఈ యొక్క సామాన్లు అతి త్వరలో పిల్లలందరికీ అందే విధంగా సరఫరా చేస్తామని, సంబంధిత ప్రిన్సిపాల్ లు ఏ పాఠశాలలో ఎంతమంది పిల్లలు చదువుతున్నది, వాటి యొక్క వివరాలు వెంటనే కమిటీ సభ్యులకు, గురుకులం ఆర్సిఓ కార్యాలయానికి పంపించాలని, టెండర్ దారులు



సాధ్యమైనంత తొందరగా శాంపిల్స్ ప్రకారము కమిటీ సభ్యులకు చూపిన సామాన్లను మాత్రమే సరఫరా చేయాలని, వస్తువులు ఏమైనా నాసిరకంగా ఉన్నట్లు సంబంధిత ప్రిన్సిపాల్ లు ద్వారా ఫిర్యాదులు వస్తే సంబంధిత ఏజెన్సీ దారుల యజమానులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇక ముందు ఎప్పుడూ ఎక్కడ టెండర్లు దాకాలు చేయకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. టెండర్ ప్రక్రియలో చూపిన సామాన్లు కమిటీ సభ్యులు ఆమోదించిన తర్వాతనే మరియు టెండర్దారులు తక్కువ రేటుకు కోడ్ చేసిన వారికి ఈ యొక్క సామాన్లు సరఫరా చేసే బాధ్యత కమిటీ సభ్యులు ఆమోదించిన తర్వాతనే ఒప్పుకోవడం జరిగిందని, ఎటువంటి పొరపాట్లు దొరలకుండా పారదర్శకంగా అందరి సమక్షంలోనే ఈ ప్రక్రియ కొనసాగిందని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏ టి డి ఓ శ్రీమతి రూప దేవి, ఈ ఎం ఆర్ ఎస్ చర్ల ప్రిన్సిపాల్ శ్రీమతి శకుంతల కార్యాలయం పర్యవేక్షకుడు కృష్ణార్జునరావ్, ఖమ్మం, భద్రాచలం ఏజెన్సీ యజమానులు మరియు కార్యాలయం సిబ్బంది చంటి, గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వడాయిగూడెం పంచాయతీ కార్యాలయంలో చివరి సమావేశం

**పాలకవర్గ సభ్యులతో కలిసి పలు అంశాలపై చర్చ నిర్వహించిన సర్పంచ్ గుండు మనీష్ గౌడ్**

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 17:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం రోజు పాలకవర్గ సభ్యులచే చివరి సమావేశం నిర్వహించిన సర్పంచ్ గుండు మనీష్ గౌడ్.గడిచిన ఐదు సంవత్సరాలకుగాను గ్రామ అభివృద్ధికి సహకరించిన గ్రామ వార్డు సభ్యులకుగ్రామ పెద్దలకు,ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మరో 10 రోజులలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా%ఎ%యాదాద్రి భువనగిరి జిల్లాలోని 423 గ్రామాల సంబంధించిన గ్రామ సర్పంచ్ల కాల పరిమితి ముగియడంతో చివరి సమావేశం నిర్వహించి గ్రామంలో పెండింగ్ లో ఉన్న పలు అంశాలపై పాలకవర్గ సభ్యులతో గ్రామ కార్యదర్శి తో ఆయన మాట్లాడారు.సర్పంచ్ కాల పరిమితి ముగుస్తున్న నేపథ్యంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారికి గ్రామంలో నెలకొని ఉన్న పలు పెండింగ్



సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చించి సర్పంచ్ల కాలం చివరి రోజు కల్లా పనులు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని గ్రామ కార్యదర్శి ఆమనిని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నీలా పోశెట్టి , పాలకవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఎంపీడీవో లతో కలెక్టర్ సమావేశం....





**ఈనెల 27 లోగా గ్రామ సభలలో తీర్మాణాలు చేపట్టాలి...**

**ఉపాధి హామీ పనులలో కూలీల శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలి...... జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే**

**సికే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 17 :** గ్రామ పంచాయితీల అభివృద్ధి ప్లాన్ రూపొందించి ఈనెల 27 లోగా గ్రామ సభలలో తీర్మాణాలు చేపట్టాలని, ఉపాధి హామీ పనులలో కూలీల శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు.బుధవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో మండల అభివృద్ధి అధికారులు, ఎ.పి.ఓ.లు,, టి.సి.లతో ఆయన గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్లాన్ (GPDP) తీర్మాణాలు, ఉపాధి హామీ పనులను మండలాల వారిగా సమీక్షించారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన అన్ని శాఖల సమన్వయంతో 2024-25 సంవత్సరానికి గాను గ్రామ పంచాయితీ సెక్రటరీ నోడల్ అధికారిగా గ్రామ అభివృద్ధి ప్లాన్ రూపొందించుకొని ఈనెల 27 న గ్రామ సభల ద్వారా తీర్మాణాలు రూపొందించాలని, జనవరి 31 లోగా సంబధిత ఆన్లైన్ సైట్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. గ్రామ పంచాయితీలలో చేపట్టిన పనుల తీర్మాణాలను పరిశీలించి గ్రామ పంచాయితీలలో కవర్ కాని పనులను మండల స్థాయి అభివృద్ధి ప్లాన్ ద్వారా (%పీణూ%) వచ్చే ఫిబ్రవరి 7 వ తేదీలోగా తీర్మాణం చేపట్టి 10 వ తేదీ లోగా అప్ లోడ్ చేయాలని, అలాగే జిల్లా స్థాయిలో ఫిబ్రవరి 16 లోపు తీర్మాణం పూర్తి చేసి 20 వ తేది లోగా అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. పారిశుద్యం, త్రాగునీరు, తదితర గ్రామ పంచాయితీల అవసరాలను, అభివృద్ధిని దృష్టిలో వుంచుకొని తీర్మాణాలు చేపట్టాలని సూచించారు.ఉపాధి హామీ పనులలో ఎలాంటి అలసత్వం ఉండవద్దని, గ్రామాల అభివృద్ధికి ఏ పనులు చేపడితే బాగుంటుందో క్షేత్రస్థాయిలో పనులు గుర్తించాలని, పనులపై స్పష్టమైన అవగాహన ఉండాలని, గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, కూలీల శాతం పెరిగేలా క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ అవసరాలను బట్టి తీర్మాణించిన పనులను త్వరితగతిన ఆమోదం పొంది పనులను ప్రారంభించాలని, ప్రధానమైన పనులు ఫామ్ పాండ్స్, ఫిష్ పాండ్స్, ఇంకుడు గుంతలు, నీటి సంరక్షణ పనులు, వ్యవసాయ అనుబంధ పనులు, వ్యక్తిగత పనులకు ప్రాధాన్యతనిచ్చేలా పనులను గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని, పనులకు హాజరు అయ్యే కూలీలకు వంద శాతం మొబైల్ యాప్ ద్వారా హాజరు చేపట్టాలని,చేసిన పనులకు భువన సాఫ్ట్ వేర్ లో అప్లోడ్ చేయాలని, పనులలో నాణ్యత పాటించాలని,ఎం.బి. రికార్డులు చేపట్టి కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛభారత్ సంబంధించి అన్ని కార్యాలయాలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించే విధంగా చర్యలు తీసుకోవాలని, స్వచ్ఛ భారత్ పారిశుద్యం పనులపై ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలని, మురికి కాలువల చివరి భాగంలో ప్రజలకు అవసరమైన కమ్యూనిటీ సోక్ పిట్స్ ఏర్పాటు చేసి పారిశు ద్యం మెరుగుపరచాలని తెలిపారు. నర్సరీలలో అన్ని మొక్కలు వంద శాతం బ్రతికేలా,పెరిగేలా సంరక్షణ చర్యలు పకడ్బందీగా చేపట్టాలని, నర్సరీలలో ప్రజలకు అవసరమైన కరివేపాకు, కుంకుడు, గంగరేగి, సీతాఫలం, ఈత, బొడ్డుమల్లె, సీతమ్మ జెడ, కాగితం పూల చెట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం వాటరింగ్ డే చేపట్టి ప్లాంటేషన్ మొక్కలకు వాటరింగ్ చేపట్టాలని, సంబంధిత ఫోటోలను అప్లోడ్ చేయాలని తెలిపారు.మండల కార్యాలయాలు, పరిసరాలు ఎలాంటి చెత్తచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉండాలని, అలాగే ఉపాధి హామీ సంబంధించిన రికార్డులు, రిజిష్టర్ల నిర్వహణ శుభ్రంగా, క్రమపద్ధతిగా ఉండాలని, సరైన చోట వాటిని భద్రపరచాలని ఆదేశించారు.సమీక్షా సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా పరిషత్ ముఖ కార్యనిర్వహణ అధికారి సి.హెచ్. కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,ఎ.పి.డి. శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

# చేగుంటలో ఈనెల 19న అండర్ 14 బాల,బాలికల టచ్ రగ్బీ పోటీలు కోచ్ గణేష్ .వెల్లడి




**సికే న్యూస్ చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ జనవరి 17:** ఈనెల 19వ తేదీ శుక్రవారం రోజున చేగుంటలోని మోడల్ స్కూల్ ఆవరణలోని గ్రౌండ్లో మెదక్ జిల్లా స్థాయి అండర్ 14 బాల, బాలికల టచ్ రగ్బీ పోటీలు ఉన్నాయని కోచ్ కర్ణం గణేష్ రవికుమార్ తెలిపారు.ఈ పోటీలకు వచ్చే క్రీడాకారులు, క్రీడాకారిణిలు ఉదయం 9 గంటల లోపు పి.డి వెంకటేష్ కు రిపోర్ట్ చేయాలని తమ వెంట జన్మదిన ధ్రువపత్రం,ఆధార్ కార్డు,బోనఫైడ్ తీసుకొని రావాలని,క్రీడాకారులు, క్రీడాకారిణిలు 2010,2011,2012 లో జన్మించిన వారై ఉండాలని,2009,2013 జన్మించిన వారికి ఎట్టి పరిస్థితులలో ఈ పోటీలలో అనుమతించరని ఆయన తెలిపారు.ఇక్కడ సెలెక్ట్ అయిన క్రీడాకారులు, క్రీడాకారిణిలను ఈ నెల చివరి వారం లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.పూర్తి వివరాలకు 9573296678 నంబర్ లో సంప్రదించాలని కోరారు.

# మురికి.కాలువలో పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి



**సి కే న్యూస్ చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ జనవరి 17 :** చేగుంట మండల్ పట్టణంలో.మురికి కాలువ పక్కన గుర్తుతెలియని ఒక వ్యక్తి శవం లభ్యమైనదని చేగుంట ఎస్సై హరీష్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం చేగుంట గ్రామ శివారులోని వెంకటేశ్వర హార్చరీస్ కంపెనీ సమీపం లో కల అయిత దివాకర్ ఇంటి పక్కన గల మురికి కాలువ దగ్గర గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యమైనది. గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు 60 నుంచి 65 సంవత్సరాల గల వ్యక్తి రోడ్డుపై కాగితాలను సేకరిస్తూ భిక్షాటన చేసే వ్యక్తిగా గుర్తించారు. అతని ఒంటిపైన మెరూన్ కలర్ గీతల షర్టు నలుపు రంగు ప్యాంటు కలదు. అతని కుడి చేతికి రుద్రాక్ష గల దారం చుట్టి ఉంది. చేగుంట గ్రామ పంచాయతీ ఈవో నాగభూషణం ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై హరీష్ గౌడ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ వ్యక్తిని గుర్తుపట్టిన వారు చేగుంట ఎస్సై ఫోన్ నెంబర్ 8712657936 తెలుపగలరని చేగుంట ఎస్సై కోరారు.

# ఓణీల అలంకరణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే, బట్టా విజయ్ గాంధీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 17:** ములకలపల్లి మండలం- సుబ్బనపల్లి గ్రామ పరిధిలో దుబ్బా సురేష్ బాబు- లతిత కుమార్తెలు "అక్షిత వర్షిణి"ల ఓణీల అలంకరణ వేడుక సందర్భంగా వారి ఆహ్వానాన్ని స్వీకరించి వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ మరియు పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్ గాంధీ.

# రాజ్ కుమార్ పార్ధివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం,డీసీసీబీ డైరెక్టర్ బ్రహ్మయ్య.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 17:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పరిధిలోని పీవీ కాలనీ నందు గొల్ల రాజ్ కుమార్ ,మరణించిన విషయం తెలుసుకొని బుధవారం వారి నివాసానికి వెళ్లి పార్ధివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు గ్రామం లో సుడిగాలి పర్యటన.

**ప్రతి కుటుంబానికి పెద్దకొడుకు గా ఉంటా .**

**డాక్టర్ మట్టా దయానంద్.**



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్:** కల్లూరు మండలం చెన్నూరు గ్రామం లో కంచిపోగు కృష్ణయ్య ని, కంచిపోగు శ్రీనివాస్ రావు ని, కంచిపోగు పిచ్చయ్య ని, పెనుగొండ గురువయ్య ని వారి అనారోగ్యం కారణం గా చెన్నూరు గ్రామం లో వారి నివాసల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కలుసుకొని వారి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని, పలు ఆరోగ్య సూచనలు తెలియజేసి, వారిని పరామర్శించినరు. అనంతరం గ్రామం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కీ "శే "లు జక్కుల జామలయ్య దశ దీన కర్మ కు హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినరు. ఈ కార్యక్రమం లో కల్లూరు మండలం, చెన్నూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెవిన్యూ శాఖ లో పనిచేస్తున్న టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్స్ ల వినతి పత్రం



తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి న శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని కలిసి రెవెన్యూ టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్స్ వినతి పత్రాన్ని ఖమ్మం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు అందజేశారు. రెవిన్యూ శాఖలో గత 15 ఏళ్లు గా ఔట్సోర్సింగ్ పద్ధతిలో టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్స్ లు గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ను గత ప్రభుత్వం వరకు ఎవ్వరు పట్టించుకోక పోగ,సమాన వేతనం మరియు రెగ్యులరైజేషన్ గురించి ఏటువంటి హామీ లు కూడా ఎవ్వలేదు. ఈ ప్రభుత్వం లో అయిన రెగ్యులర్ చెయ్యమని మరియు థర్డ్ పార్టీ ఏజెన్సీల వల్ల నష్టం జరుగుతుందని ,వాటిని రద్దు చేసి ప్రతి నెలా 5 వ తేదీ లోపు జీతాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా వినతులతో లతో కూడిన పత్రాన్ని రెవెన్యూ మంత్రి కి అందజేయడం జరిగింది.

## క్రీడాకారులకు లక్ష రూపాయల బహుమతి ప్రధానం

-క్రీడలు శరీర దారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి :- దుద్దిళ్ళ శ్రీను బాబు







**సి కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) జనవరి 17:** -ఈ రోజు మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన శ్రీపాద కప్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను ముఖ్య అతిథిగా విచ్చేసిన దుద్దిళ్ళ శ్రీను బాబు అందజేశారు. మొదటి బహుమతి వెంకీ ఎలెవన్స్ జట్టు లక్ష రూపాయలు ,రెండవ బహుమతి చక్ దే జట్టు యాభై వేల రూపాయలు గెలుచుకోవడం జరిగింది. అనంతరం శ్రీను బాబు మాట్లాడుతూజరిగింది యువకులు క్రీడల్లో రాణించాలని ఏదో ఒక ఆట నేర్చుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని మారుతున్న జీవన విధానం లో క్రీడలు చాలా అవసరమని క్రీడలు మనకు మానసిక ఉల్లాసాన్ని సాధించాలనే పట్టుదలను కలిగిస్తాయని క్రీడల్లో గెలుపోటములు సహజము దానిని స్పోర్టివ్ గా తీసుకుని స్నేహ భావాన్ని పెంపొందించుకొని చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలనీ శ్రీను బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పనిచేసిన వారిని పార్టీ మర్చిపోదు:

- ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా బల్మూరి వెంకట్ కి అవకాశం ఇవ్వడం సంతోషం
- రాచకొండ భార్గవ్



**సికే న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జనవరి 17:** కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. లేకున్నా.. పార్టీలోనే ఉంటూ కష్టపడి పనిచేసిన వారిని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మర్చిపోదని ఎన్ ఎస్ యూ ఐ మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన సేవలను గుర్తు చేశారు. 2022లో మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షునిగా వినూత్నంగా కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఆనాడు అభ్యర్థి ఓడినా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం బల్మూరి వెంకట్ చేసిన సేవలను పార్టీ గుర్తించిందన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఆశించి, టికెట్ రాకపోయినా, కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాల మేరకు పనిచేసిన వ్యక్తి బల్మూరి వెంకట్ అని అన్నారు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ అధిష్టానం బల్మూరి వెంకట్ కు అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షునిగా బల్మూరి వెంకట్ చేసిన సేవలకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ గా అవకాశంమిచ్చి గౌరవించిందన్నారు.

## అక్షరం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్



**ఖమ్మం/ తల్లాడ జనవరి 18 (సీకే న్యూస్ ప్రతినిధి, విజయ్ ):** సమాజహితం పనిచేస్తూ పత్రికా రంగంలో దినదిన అభివృద్ధి చెందుతున్న అక్షరం న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను టీపీసీసీ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, ప్రచార కమిటీ స్ట్రాటజీ మెంబర్ డాక్టర్ గంగదేవుల లోకేష్ యాదవ్ బుధవారం తల్లాడలో ప్రారంభించారు. అక్షరం న్యూస్ జిల్లా స్టాపర్ దేవబత్తిని సీతారాములు ఆధ్వర్యంలో రూపొందించిన ఈ క్యాలెండర్ ను ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి నాలుగో స్తంభంగా ఉన్న మీడియా అన్ని రంగాల్లో రాణించడం అభినందనీయం అన్నారు. సుదీర్ఘ కాలం పాటు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తున్న అక్షరం న్యూస్ దినపత్రిక భవిష్యత్తులో అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనకు సీతారాములు జ్ఞాపికను అందించి, తల్లాడ, వైరా జర్నలిస్టులు శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎండి బహుదూర్, గుడిపల్లి నారాయణ, సురేందర్ రెడ్డి, మునుకూరి అప్పిరెడ్డి, గోవిందా చారి, కృష్ణ, గొడ్ల బాబురావు, గొల్లమండల నాగబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి, నాయకులు పొన్నం కృష్ణయ్య, రావుల గోపి గౌడ్, వార్డు మెంబరు గొడుగునూరి శ్రీనివాస్ రెడ్డి, యాదవ సంఘం నాయకులు వాకదాని రామకృష్ణ, రాగం రమణ, చల్లా కృష్ణ, రాచమల్ల రవి, కర్లకంటి కిరణ్, భాస్కర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## -గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి:

## ప్రిన్సిపల్ వెంకట్రామిరెడ్డి



**సి కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతి కుమార్ కన్నూరి) జనవరి 17**: మంథని నియోజక వర్గం లోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో విద్యార్థులు విద్యను అభ్యసించడం గొప్ప వరమని విద్యార్థుల యొక్క మేధాశక్తిని పెంపొందించి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే గురుకులాల లక్ష్యం అని కళాశాల ప్రిన్సిపల్ వెంకట్రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గురుకులాలను ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలని, ప్రస్తుతం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతి ప్రవేశం కోసం ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవడానికి గడువు జనవరి 20వ తేదీ వరకు ఉందన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

# ఆసుపత్రికి వచ్చే ప్రతీ ఒక్కరికీ మెరుగైన సేవలు అందాలి

- నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- తిరుమలాయపాలెం ప్రభుత్వాసుపత్రి ఆకస్మిక తనిఖీ
- సిబ్బంది అందుబాటులో లేకపోవడం పై ఆగ్రహం



**ఖమ్మం :** ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆసుపత్రి ద్వారా అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషంట్, అవుట్ పేషంట్ రికార్డులు పరిశీలించారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో తనిఖీ సమయంలో విధుల్లో లేని వైద్యులు, సిబ్బందిపై ఆగ్రహం వెలిబుచ్చారు. అనుమతి లేని గైర్హాజరు పై సంజాయిషీకి ఆదేశించాలన్నారు. ప్రభుత్వం వైద్య రంగానికి పెద్దపీట వేస్తుందని, ఆరు హామీల్లో వైద్యానికి సంబంధించిన ఆరోగ్యశ్రీ పరిమితి పెంపును అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలులోకి తెచ్చిందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే వారిలో పేదలు ఎక్కువగా ఉంటారని, పేదలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు. మంత్రి తనిఖీ సందర్భంగా జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, తిరుమలాయపాలెం ఎంపిడివో సిహెచ్. శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన నెల్లూరి వీరభద్రం

- కండువా కప్పి స్వాగతం పలికిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని సూచించిన మంత్రి



**కూసుమంచి:** కూసుమంచి మండలం గట్టుసింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నెల్లూరి వీరభద్రం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, రాష్ట్ర రెవెన్యూ,హైజింగ్ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కండువా కప్పి స్వాగతం పలికారు. బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గట్టుసింగారం గ్రామం రాగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కాంగ్రెస్ నాయకురాలు వెల్లంపల్లి కాంతమ్మ నివాసం కు మంత్రి వెళ్ళగా కాంతమ్మ, నెల్లూరి వీరభద్రం కుటుంబం శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నెల్లూరి వీరభద్రం, ఆయన కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావడం కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేశారని,భారీ మెజారిటీతో విజయం వచ్చే విధంగా కృషి చేశారని అన్నారు. మీరిచ్చిన ఈ గౌరవం ఎన్నడూ మరువలేనిదని అన్నారు. మీ కృషికి ఫలితం దక్కే విధంగా మేము పనిచేస్తామని, ప్రజారంజకంగా పరిపాలన అందిస్తామన్నారు. గ్రామాల్లో ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని హామినిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ ను గెలిపించాల్సిన అవసరం మనందరిపై ఉంటుందన్నారు. అందుకే గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని కోరారు. పాత, కొత్త పార్టీ నాయకులందరిని గౌరవిస్తామని, కష్టానికి తగిన ప్రతిఫలం కాంగ్రెస్ అందిస్తుందని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావు, చరణ్ రెడ్డి, జొన్నలగడ్డ రవికుమార్, పెండ్ర అంజయ్య, బజ్జూరి వెంకట్ రెడ్డి, జూకూరి గోపాల్, సుధాకర్ రెడ్డి, వడ్తియా సెట్రామ్ నాయక్, సర్పంచ్ సూర్యనారాయణ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మునుగంటి రాములు, గట్టుసింగారం సర్పంచ్ నెల్లూరి ఖాదర్ బాబు, ఆలేటి రాంబాబు, కాంతారావు, గుడిపల్లి రాధాకృష్ణ, వీరారెడ్డి, చాట్ల సత్యనారాయణ, సుధాకర్, హనుమారెడ్డి, పాపారావు, ఉమా, రెడ్డిబోయిన రమణ, నాగిరెడ్డి, పాషా,ఉదయ్, లోడిగ రమేష్, రవి, శేషిరెడ్డి, రాములు, బానోతు సుఖ్య తదితరులు హాజరైయ్యారు.

# నల్లగొండను మోడల్ గా తీర్చిదిద్దుతా

- ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంతో సొంతింటి కల సాకారం
- ఫిబ్రవరిలోనే మెగా డీఎస్సీ నిర్వహిస్తాం
- యుపిఎస్ సి తరహా విధానాలే టి ఎస్ పి ఎస్ సి లో ఆచరిస్తాం
- ఆర్ అండ్ బి, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



**నల్లగొండ:** నల్లగొండ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆర్ అండ్ బి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు నల్లగొండ నియోజకవర్గం నుంచి 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి నల్గొండ ప్రజలు నాపై పెద్ద బాధ్యత పెట్టారని, మరింత బాధ్యత పెంచారని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో కలిసి ఆయన శివాజీనగర్ సెంటర్ నుంచి పానగల్ రోడ్డు వరకు 90 లక్షల రూపాయల NCAP నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకి శంకుస్థాపన చేసారు. అనంతరం ఎన్జీ కళాశాల నుంచి రామగిరి వరకు కోటి 30 లక్షల రూపాయల నిధులతో విస్తరిస్తున్న బీటీ రోడ్డు పనులకి శంకుస్థాపన చేసారు. అదేవిదంగా పట్టణంలో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ సెంటర్ ని పరిశీలించిన మంత్రి చేపట్టాల్సిన మార్పుల గురించి కలెక్టర్ కి పలు సూచనలు చేసారు. తదుపరి ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొని 244 మంది లబ్దిదారులకి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ ప్రజలకు ఏ కష్టం వచ్చినా నా ఇంటి గుమ్మం మీకోసం తెరిచే ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో నల్లగొండ నలువైపులా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి బిసి, ఎస్సి, ఎస్టీ, మైనార్టీ నిరుపేదల సొంతింటి కలను నిజం చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం లో జరిగినట్టు పేపర్ లీక్ లు లేకుండా యూపీఎస్సీ తరహా విధానాలనే టీఎస్పీఎస్సీ గ్రూప్స్ పరీక్షలన్ని%శీ%ట్లో తూచా తప్పకుండా ఆచరిస్తామని స్పష్టం చేశారు. నిరుద్యోగులకి స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.పాత ప్రభుత్వంలో ఎమ్మెల్యేల చుట్టూ తిరిగినట్టు కాంగ్రెస్ ప్రభుత్వంలో తిరగాల్సిన అవసరం లేకుండా నేరుగా లబ్ధిదారులకి సంక్షేమ ఫలాల్ని అందిస్తామని చెప్పారు. ఆరోగ్యశ్రీని ఇప్పటికే 10 లక్షల రూపాయలకి పెంచామని, మహిళా సోదరిమనులకి ఇప్పటికె ఉచిత బస్ ప్రయాణం ప్రారంభించామని గుర్తు చేశారు. ఆరు గ్యారంటీలను 100 శాతం అమలు చేస్తామని, క్యాబినెట్ లో నిర్ణయం తీసుకొని కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ఆర్థిక సహాయంతో పాటు తులం బంగారం పై నిర్ణయం తీసుకుంటామన్నారు. అధికారులు పేదల్ని ఇబ్బంది పెట్టకుండా వారికి అండగా నిలవాలని సూచించారు. నల్గొండలో బిజీ బిజీగా గడిపారు. అంతకు ముందు నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద ఆర్గానిక్ విలేజ్ హెూటల్ ని ప్రారంభించారు.అనంతరం నల్గొండ పట్టణానికి చేరుకున్న మంత్రి పి ఆర్ టి యూ తెలంగాణ ముద్రించిన టేబుల్ క్యాలండర్ ను ఆవిష్కరించారు. అనంతరం పండ్ల మార్కెట్ వ్యాపారుల విజ్ఞప్తి మేరకు మార్కెట్ యార్డ్ ను సందర్శించి వ్యాపారుల సమస్యలను సావధానంగా విని సమస్యను పరిష్కరించేందుకు నిర్ణయం తీసుకుందామని వ్యాపారులకి తెలిపారు.ఆర్డీఓ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ తో ప్రత్యేకంగా సమావేశమై జిల్లాలో పెండింగ్, నడుస్తున్న అభివృద్ధి పనుల గురించి పలు సూచనలు చేసారు తెలిపారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ కందు కూరి వెంకటేశ్వర్లు,పబ్లిక్ హెల్త్ ఈ ఈ సత్య నారాయణ తదితరులు పాల్గొన్నారు..

# సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయడం తగదు















: అభివృద్ధి పనులు మంజూరు ఆలస్యం చేయరాదు
: జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ
: ప్రాధాన్యత క్రమంలో పనులకు బిల్లులు మంజూరు చేస్తున్నాం
: జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**సి కె న్యూస్ అనంతపురం, జనవరి 17 :** జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను త్వరగా విచారణ చేసి పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, అనంతపురం, కదిరి, పెనుకొండ, రాప్తాడు ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, సిద్ధారెడ్డి, మాలగుండ్ల శంకర నారాయణ, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ మీసాల రంగన్న, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్, జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో సభ్యులంతా ఏదైనా సమస్య ఉంటే రాతపూర్వకంగా అందించాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, దీని ద్వారా త్వరలోనే ఆయా మండలాల్లో అభివృద్ధి పనులు చేపట్టవచ్చన్నారు. ఆయా శాఖల అధికారులు సమావేశం జరిగిన ప్రతిసారి కొత్తగా రాసుకోవడం జరుగుతుందని, గతంలో అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపించారు అనేదానిపై సరైన సమాధానం సభ్యులకు తెలియ జేయాలన్నారు. ఎలాంటి రెజ్యులేషన్ లేకుండా గతంలో మాదిరిగా అభివృద్ధి పనులు మంజూరు చేయాలని, ఈ విషయమై తీర్మానం చేస్తున్నామన్నారు. జిల్లాలో పలుచోట్ల ప్రజలు కలిసి అనారోగ్యం భారిన పడుతున్నారని, ప్రజారోగ్యం అంటే అధికారులకు లెక్క లేకుండా పోయిందని ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుచోట్ల ఫిల్టర్ బిడ్స్ ఎందుకు మార్చలేదని, టెండర్లు పిలవకపోతే నామినేషన్ పద్ధతిలో పనులు ఇవ్వాలని, ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఓ%డ%ఎమ్ పనులకు సంబంధించి ఎన్ని అగ్రిమెంట్లకు గడువు పెంచారు, అన్ని వివరాలు సభకి తెలపాలన్నారు. గతంలో సస్పెండ్ అయిన సీఈఓతో పలు అగ్రిమెంట్లకు గడవు పొడిగింపు చేశారని, చేసిన అగ్రిమెంట్లు రద్దు చేసి కొత్త అగ్రిమెంట్లు రెగ్యులర్ సీఈఓతో చేయాలని తీర్మానం చేస్తున్నామన్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈని సరెండర్ చేయాలన్నారు. సర్వసభ్య సమావేశంలో ఆయా శాఖల అధికారుల దృష్టికి సభ్యులు తీసుకువచ్చిన సమస్యలను వచ్చే సమావేశం నాటికి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### ప్రాధాన్యత క్రమంలో పనులకు బిల్లులు మంజూరు చేస్తున్నాం : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ సమావేశంలో కొందరు సభ్యులు పలుచోట్ల అభివృద్ధి పనులు చేయించాము, బిల్లులు పెండింగ్లో ఉన్నాయని అడగడం జరిగిందన్నారు. ప్రాధాన్యత క్రమంలో పనులకు బిల్లులు మంజూరు చేస్తున్నామన్నారు. పలు పనులు, తాగునీటి పనుల బిల్లులు ఆపలేదని, ఉన్న బడ్జెట్లో నిధులు అందుబాటులో ఉన్న మేరకు ప్రాధాన్యత క్రమంలో బిల్లులు మంజూరు చేస్తున్నామన్నారు. ప్రాధాన్యత మేరకు బిల్లులు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదనపు నిధులు కావాలని ప్రభుత్వాన్ని అడగడం జరిగిందన్నారు. నిధులు వచ్చిన వెంటనే ప్రాధాన్యత క్రమంలో అందిస్తామన్నారు. ప్రజల ఆరోగ్యం, తాగునీరు ప్రాధాన్యత అంశమని, వాటికి అత్యధిక ప్రాధాన్యత తీయడం జరుగుతుందన్నారు. ఓ%డ%ఎమ్ పనులకు సంబంధించి అగ్రిమెంట్లు అన్ని తెప్పించి ఈ నెలలో పరిశీలన చేయాలన్నారు. రహదారుల మరమ్మతులకు సంబంధించి చిన్న చిన్న మరమ్మత్తు పనులను వెంటనే చేయాలని ఆర్అండ్బి ఎస్ఈని ఆదేశించారు. అధికారుల దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సందర్భంగా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ పంచాయతీ, మండల రెజ్యులేషన్ లేకుండా పనులు మంజూరు చేస్తున్నామన్నారు. సిఎఫ్ఎంఎస్, పిఎఫ్ఎంఎస్ బిల్లులు నిబంధనల ప్రకారం అప్లోడ్ చేస్తున్నామన్నారు. బిల్లుల విషయంలో ఏదైనా సందేహాలు ఉంటే విచారణ చేయించడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కరువు పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని వచ్చే మే, జూన్ నెలలో తాగునీటి సమస్యలు ఎదుర్కోకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్, ఆర్డబ్ల్యూఎస్ కింద చేసిన పనులకు సంబంధించి ప్రభుత్వం నుంచి పెండింగ్ ఉన్న బిల్లుల వివరాలు అందజేయాలని, ఈ విషయమై ఎమ్మెల్యేలు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయాలని అడుగుతామన్నారు. ఓ%డ%ఎం, సత్యసాయి, శ్రీరామ రెడ్డి, డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్ కు సంబంధించి జిల్లా పరిషత్ నిధులు ఇవ్వడం జరిగిందని, తిరిగి ఆ నిధులు జిల్లా పరిషత్ కి అందించేలా, తాగునీటికి నిధులు ఇచ్చేలా తీర్మానం చేయాలన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ మాట్లాడుతూ మడకశిర బ్రాంచ్ కెనాల్ కు నీరు వదలలేకపోయామని, నీరు వదిలితే భూగర్భ జలం పెరుగుతుందన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ ద్వారా నీరు వదిలితే ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాప్తాడు పరిధిలో జల్ జీవన్ మిషన్ కింద 13 గ్రామాలకు సంబంధించి రూ.2.90 కోట్ల పనులకు సంబంధించి టెండర్లు పిలవాల్సి ఉందని, వెంటనే టెండర్లు పిలవాలన్నారు. రామగిరి, కనగానపల్లి, సికె పల్లి ఇతర మండలాల్లో సమస్యలు పరిష్కరించాలని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోరారు ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాల సిపిఓలు అశోక్ కుమార్ రెడ్డి, విజయ్ కుమార్, మెప్మా పీడీలు వేణుగోపాల్ రెడ్డి, నరసయ్య, పంచాయతీరాజ్ ఎస్ఈ భాగ్యరాజ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇహషాన్ బాషా, హౌసింగ్, ఐసిడిఎస్ పీడీలు, వ్యవసాయ శాఖ జెడిలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో దేవాలయాన్ని అభివృద్ధి చేయండి





-వజ్రకరూరు శ్రీ జనార్ధన వేంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకార వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి

**సి కె న్యూస్ ఉరవకొండ జనవరి 17:** శ్రీ జనార్దన వెంకటేశ్వరస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యులు సమిష్టి కృషితో దేవాలయాన్ని అభివృద్ధి పరచాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ వై. విశ్వేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం వజ్రకరూరులోని శ్రీ జనార్దన వేంకటేశ్వరస్వామి ఆలయంలో నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. ముందుగా మాజీ ఎమ్మెల్యేకి ఆలయ అధికారులు, పాలక మండలి సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ గా వెంకటేశ్వరరెడ్డి, ధర్మకర్తలుగా కురాకుల సరోజమ్మ, చింతాలాంపల్లి శ్రీరాములు, రాజోల ఓబులుపతి, రమావత్ దేవమ్మ, మంగళ లక్ష్మీదేవి,కురుబ కళావతి, ఎక్స్ అఫిషియో మెంబర్ గా ఆలయ అర్చకులు నరసింహమూర్తిల చేత దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ రాణి, గ్రూపు టెంపుల్ ఈఓ అంగదాల కృష్ణయ్య ప్రమాణ స్వీకారం చేయించారు.తదుపరి వారిని పూలమాలలు శాలువాలతో సత్కరించారు.ధర్మకర్తల మండలి సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ శ్రీ జనార్దన వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అని పురాతన దేవాలయంగా కీర్తించబడిందన్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ధర్మకర్తల మండలి ముందుకు నడుస్తూ దేవాలయాన్ని అన్ని విధాలా అభివృద్ధి పరచాలని భవిష్యత్తులో కూడా మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తున్నారని రాష్ట్రంలో అనేక దేవాలయాలను పూర్వ వైభవం తీసుకువచ్చారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, వైస్ ఎంపిపి సుశీలరాణి, సర్పంచులు సోమశేకర్ రెడ్డి, మొనలిసా, జగదీష్, కమలమ్మ, నాయకులు డిష్ సురేష్, రవికాంత్ రెడ్డి, అంచనాల మధుసూదన్, మున్నా, బలరాముడు, ప్యాపిలి కిష్ట, చంద్రా నాయక్, ఖాజాపిరా, గ్రామస్తులు,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పట్టాలను మరింత వేగవంతం చేయాలి..!


గ్రామాల్లో కరెంటు సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి..!
రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి..!
అనంతపురం రూరల్ ఆత్మకూరు రాప్తాడు మండలాల అధికారుల తో సమీక్ష చేసిన ఎమ్మెల్యే..!





**సి కె న్యూస్ అనంతపురం జనవరి 17:** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం లోని అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు మండలాల్లో అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆదేశించారు. బుధవారం అనంతపురంలో మూడు మండలాల సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే సమీక్షించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి గతంలోనే సంబంధిత అధికారులకు ఆదేశించారు. సచివాలయాల్లో వారిగా ఆ సమస్యలు ఏ మేరకు పరిష్కారమయ్యాయో అడిగి తెలుసుకున్నారు. పట్టాల విషయంలో ఏమాత్రం అలసత్వం చేయొద్దండి. ఎక్కడైనా సమస్య ఉంటే తన దృష్టికి తీసుకువస్తే ఉన్నతాధికారుల తో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటా. గ్రామాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ కరెంటు సమస్యలు ఉండకూడదు. అవసరమైన ప్రాంతాల్లో ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేయండి. పోల్లు షిఫ్టింగ్ విషయంలోనూ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

## ఆసుపత్రి వైద్యుడిపై కలెక్టర్ కి ఫిర్యాదు




**సీ కే న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) జనవరి 17:** మంథని పట్టణ శివారులోని మాతశిశు ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న మత్తు మందు వైద్యుడు సర్జరీ కోసం డబ్బులు డిమాండ్ చేస్తున్నాడనీ, అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆసుపత్రి సూపరింటెండ్, జిల్లా కలెక్టర్, డి. ఎం.హెచ్ .ఓ కు బుధవారం ఫిర్యాదు చేసినట్లు బండారి సమ్మయ్య తెలిపారు. తన భార్యను ప్రసవం కోసం శుక్రవారం నాడు ఆసుపత్రిలో చేర్చగా ఆపరేషన్ థియేటర్లోకి పేషెంట్ ని తీసుకు వెళ్లిన తర్వాత డబ్బులు ఇస్తేనే మత్తు మందు ఇస్తానని మత్తు మందు వైద్యుడు తేల్చి చెప్పాడన్నారు. రోగులను ఇబ్బంది పెడుతున్న వైద్యుడిపై తగిన చర్యలు తీసుకోవాలని సమ్మయ్య డిమాండ్ చేశారు.

## తాటి చెట్టు పైన ప్రాణాలు కోల్పోయిన గౌదన్న



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** యాదాద్రి భువనగిరి జిల్లా : మోత్కుర్ మండలం రాజన్నగూడెం లో తాటిచెట్టుపై గుండెపోటు తో సుధగాని లక్ష్మయ్య (68) మృతి , జేసిబి సహాయంతో చెట్టుపై నుండి కిందకు దించిన గ్రామస్తులు, ఫైర్ సిబ్బంది ..

## మీాజ అభ్యర్థి తీన్మార్ మల్లన్న కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు ఎం తనదైన శైలిలో సి కెన్యూస్ ద్వారా జనజాగృతం చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి విశేష కృషి చేసిన తీన్మార్ మల్లన్న గారి జన్మ దినోత్సవం సందర్భంగా వారిని హైదరాబాద్ లోని స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదినోత్సవ మరియు ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేరు ఎంపిక కావడం పట్ల శుభాకాంక్షలు తెలిపి అనంతరం తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ గారిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, కొడిత్యాల నరేందర్ గుప్తా, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్, మండల నాయకులు తండ శ్రీశైలం గౌడ్, సామ వెంకట్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం , యూత్ కాంగ్రెస్ నాయకులు చిత్తర్ల అనిల్ , తదితరులు.

## ధర్మవరం రోడ్లు గుంతలమయం...ఎవ్వరూ పట్టించుకోరా!

**సి కె న్యూస్ ధర్మవరం జనవరి 17:** మీరైనా వాటిని పూడ్చండి.... లేదా అనుమతిస్తే మేమే ఉచితంగా పూడ్చుతాం... ఆర్ అండ్ బి అధికారులకు మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ సరికొత్త పంథాకు శ్రీకారం చుట్టారు. ధర్మవరం పట్టణంలోని రోడ్లు ఎక్కడ చూసినా గుంతల మయంగా మారాయని వాటిని ప్రభుత్వ డిపార్ట్ మెంట్ ద్వారా మీరైనా పూడ్చండి... లేదా తానైనా సొంత ఖర్చులతో గుంతలు పూడుస్తామని, ఏ విషయం తెలియజేయాలంటూ ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ రోడ్లు భవనాల శాఖ డి. ఇ, ఇ. ఇ లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన తన లెటర్ ప్యాడ్ తో కూడిన లేఖను తమ పార్టీ నాయకుల ద్వారా పంపారు. అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఇంజనీరింగ్ అధికారులు నాయకులకు తెలియజేశారు.. .. ధర్మవరం పట్టణం మొత్తం గుంతల మయంగా మారిందని, పట్టణ ప్రజలు గుంతలతో కూడిన రోడ్లపై నరకయాతన అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రతిరోజు గుంతల కారణంగా ప్రజలు కింద పడిపోతూ గాయాల పాలవుతున్నారని తన దృష్టికి వచ్చినట్లు సూర్యనారాయణ చెప్పారు. రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులు అనుమతిస్తే తానే సొంత ఖర్చులతో గుంతలను పూడ్చివేస్తానని తెలిపారు. ఇది ధర్మవరం పట్టణంలో నివాసముంటున్న వేలాదిమంది ప్రజల సమస్యగా గుర్తించి రోడ్లు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులు త్వరితగతిన ఒక నిర్ణయం తీసుకొని గుంతల సమస్యకు పరిష్కారం కనుగొనాలని ఆయన ఇంజనీర్లకు విజ్ఞప్తి చేశారు. ఇంజనీర్లను కలిసిన వారిలో మండల పార్టీ నాయకులు, పట్టణ పార్టీ నాయకులు ఉన్నారు. రోడ్డు భవనాల శాఖ అధికారులు ఈ రెండు, మూడు రోజుల్లో ఏ నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## ధర్మవరం తహసిల్దార్ యోగేశ్వరి దేవి బదిలీ.

**సి కె న్యూస్ ధర్మవరం జనవరి 17:** మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా తహసిల్దార్ల బదిలీల లో భాగంగా ధర్మవరం తహసిల్దార్ యోగేశ్వరి దేవిని కూడా బదిలీ చేశారు . ఆమె స్థానంలో అన్నమయ్య జిల్లా నుండి డి.శ్రావణి ధర్మవరం తహసిల్దారుగా నియమించారు.



## గోవిందరాజస్వామివారి ఆలయంలో ఘనంగా పార్వేట ఉత్సవం

**సి కె న్యూస్ తిరుపతి జనవరి 17:** తిరుపతిలోని శ్రీగోవిందరాజస్వామివారి ఆలయంలో బుధవారం పార్వేట ఉత్సవం ఘనంగా జరిగింది. ప్రతి ఏడాది కనుమ పండుగ మరునాడు పార్వేట ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా సాయంత్రం 4 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీగోవిందరాజస్వామివారు, శ్రీ ఆండాళ్ అమ్మవారి ఉత్సవమూర్తులను ఆలయం నుంచి రేణిగుంట రోడ్డులోని పార్వేట మండపానికి ఊరేగింపుగా తీసుకుని వెళ్ళి ఆస్థానం నిర్వహించారు. స్వామివారి వేటను తిలకించడానికి పారువేట మండపానికి విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసారు. తిరిగి నగరవీధుల్లో ఊరేగింపుగా ఉత్సవమూర్తులను సాయంత్రం 6.30 గంటలకు ఆలయానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, జేఈవో వీరబ్రహ్మం, ఎఫ్ ఏ అండ్ సిఏఓ బాలాజీ, విజివో బాలిరెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవోముని కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ మోహన్ రావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనంజయ పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

## రాజకీయ వ్యంగ్యంలో రాటుదేలిన కలం

ఎన్నికలు వచ్చినప్పుడు కొందరు కవులు ప్రత్యేకంగా ఆనాటి రాజకీయ కదలికల్ని, నేతల విన్యాసాల్ని ఉద్దేశించి రన్నింగ్ కామెంట్రీలు రాస్తుంటారు. అవన్నీ ఒకేలా ఉరకలెత్తవు. అలిశెట్టి ప్రభాకర్ చనిపోయి 30 ఏండ్లయినా ఆయన చేసిన పొలిటికల్ కామెంట్రీ మాత్రం ఇప్పటికీ రన్ అవుతూనే ఉంది. దానికి కారణం ఆయన కలమెప్పుడూ నేతల వెనుకాలే పడేది. ప్రజల బతుకులెప్పుడూ పాలకుల నిజాయితీపైనే ఆధారపడి ఉంటాయని భావించి తన అక్షరాల్ని ఎక్కువగా అటువైపే సంధించాడు. అందుకే ఎలక్షన్లు వచ్చాయంటే చాలు పదును తగ్గని ప్రభాకర్ పదాలు మళ్ళీ మళ్ళీ వినపడుతుంటాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా పత్రికల్లో, సోషల్ మీడియాలో ఆయన కవితా పంక్తులు విరివిగా కనబడ్డాయి: "అయిదేళ్లకొకసారి/ అసెంబ్లీలో మొసళ్ళు ప్రవేశించడం/ పెద్ద విశేషం కాదు/ జనమే ఓట్ల జలాశయాలై/ వాటిని బతికించడం విషాదం", "పాత ప్రభుత్వాల్లో/ చితికిపోయిన ప్రజలు/ కొత్త ప్రభుత్వాల్లో/ 'చితి'కి పోకుంటే చాలు" అనేవి ఎన్నికల సమయంలో చక్కర్లు కొట్టిన వాటిలో మచ్చుకు కొన్ని. ఈ పంక్తులను చూస్తుంటే ఆయన మనతో పాటే ఉండి వర్తమాన రాజకీయాలను పరిశీలిస్తున్నట్లుగానే అనిపిస్తుంది. అలిశెట్టి కవిత్వంలోని ప్రాసంగికత గురించి చాల చోట్ల ప్రస్తావన వచ్చింది. నిజానికి ప్రాసంగికత అంటే కవి రాసిన నాటి కాలపు పరిస్థితులు తర్వాతి కాలంలో మారకపోవడమే. ఎవరి రచననైనా ప్రాసంగికత కోల్పోయేలా చేయడమే నిజమైన సామాజిక అభివృద్ధి. కాని ఆ వృద్ధి, మార్పు సాధ్యపడటం లేదు. "తల్లిదండ్రులయందు దయలేని పుత్రుండు.." అని వేమన వందల ఏళ్ల క్రితమే రాశాడు. మనం మారక ఇలాంటి కవుల రాతల ప్రాసంగికతను ఎప్పటికీ కాపాడుతూ ఉన్నాం. అలిశెట్టి ప్రభాకర్ కవిత్వం రాసిన రెండు దశాబ్దాలు (1973%--%93) తెలుగు నేలపై చైతన్య ప్రవాహాలు ఉరకలెత్తాయి. విప్లవ పార్టీలు రాజ్యంతో ఢీకొన్న రోజులవి. తెలంగాణలో పచ్చగా కొనసాగిన పలు విప్లవ గ్రూపుల్లో ఏదో ఒక పక్షం వహించడం ఆనాటి యువత లక్షణంగా మారింది. జగిత్యాల జైత్రయాత్ర కన్న కవిగా అలిశెట్టి తన భావజాలం వైపే నిలిచాడు. దాన్ని నిలబెట్టేందుకే కవిత్వం రాశాడు. అయితే అలిశెట్టి కవిత్వంలో 'తిరుగబడు', 'కూలదోయి' లాంటి విధ్వంసక, హింసా ప్రేరక పదజాలం ఉండకుండా ఒక నూతన నిర్మాణాత్మకత కనబడుతుంది. సమాజం ఇలా ఉంది, ముందు దీన్ని అర్థం చేసుకో అన్నట్లుగా ఆయన అక్షరాలుంటాయి. ఈ ఓట్లు, ఎన్నికలు, గెలిచిన నేతలు, మారిన ముఖాలతో సమాజం మారదు అనే చైతన్యాన్ని అవి నూరి పోస్తాయి. అందుకోసం అనుక్షణం తన కవిత్వం ద్వారా ఆయన పాలకులను, పాలనా విధానాలను సూటిగా ఎదుర్కొన్నాడు. నేతల మాటల్లోని డొల్లతనాన్ని విప్పి చెప్పాడు. దీని కోసం తీవ్రమైన వ్యంగ్యాన్ని ఆశ్రయించాడు. ఆయన రాసేకాలంలో కాంగ్రెస్, టీడీపీ ఆంధ్రప్రదేశ్‌ను పాలించాయి. నిలకడగా లేని రాజకీయ నాయకులను "వాడు ముందే వానపాము/ మరి ముడ్డెటో మూతెటో" అని సిగ్గు తీశాడు. "జలగలూ' 'బ్రహ్మ'జెముళ్ళు/ అవకాశవాది 'రూలుకర్రా'/ 'అరణాల కూలి'/ పునాది లేని 'భవనం' నాచారం 'సన్యాసులు'/ వరుసగా ఎవరెవరు ముఖ్యమంత్రులైనా/ అక్షరాలా అరాచకంలో మార్పుండదు" అని రాశాడు. ఈ చురకలకు ఉడుక్కున్న పాలకపెద్దలు ఆయన సంగతేందో చూడమని లాఠీని ఉసిగొల్పారు. కమిషనర్ స్థాయి అధికారి పిలిపించి ఇలా రాస్తే ఊర్కొనేది లేదన్నాడు. అప్పటికే కరీంనగర్‌లో ఆయన ఒళ్ళు ఈ రుచి చూసింది. ప్రభాకర్ బెదరలేదు, తన తీరు ఏమాత్రం మార్చుకోలేదు.

ఈ రాజకీయ నాయకుల దుర్నీతి వల్లే ప్రజల బతుకులిలా ఉన్నాయి. వీరంతా ఒకే రకమైన నేపథ్యం, ఒకే దురాలోచన కలవారే, మాయమాటలు చెప్పి అధికారాన్ని పొంది తమ వర్గానికి దేశ సంపదని దోచిపెట్టేవారే అనేది ప్రభాకర్ ప్రగాఢ విశ్వాసం. ఆయన నమ్మకాన్ని ఏ ప్రభుత్వం తప్పని నిరూపించలేదు. తన విశ్వాసాన్ని వదిలి ప్రభాకర్ ఎవరికీ జై కొట్టలేదు. బతికినంతకాలం పాలకుల దోపిడి విధానాన్ని ఎండగడుతూ ఓటర్లకు జాగ్రత్తలు చెప్పాడు. సాయుధ పోరాట మార్గమే ఈ పాలనను అంతం చేస్తుందని వ్యక్తిగతంగా నమ్మిన ప్రభాకర్ కవిత్వంలో మాత్రం విప్లవపంథా వైపు వెళ్ళమని ఏకపక్షంగా ఉద్బోధించలేదు. వర్గ స్వభావాన్ని తన అక్షరాల్లో సుస్పష్టంగా విశదీకరిస్తూ, పరిస్థితుల మార్పుకు ఘర్షణే మార్గమని సూచిస్తూ పోరాట రూపాన్ని మాత్రం ఎవరి శక్తిని బట్టి వారే నిర్ణయించుకోడానికి అవకాశం ఇచ్చాడు. రాజకీయ పదవులు అందుకొనేవారిపై ప్రభాకర్‌కు పూర్తిస్థాయి స్పష్టత ఉంది. ఒక మనిషి రాజకీయ నాయకుడిగా ఎలా ఎదుగుతాడో 'దశ'లవారీగా ఇలా వివరించాడు. "ఇదివరకు/ సమాజ శరీరం మీద చీరుకుపోయే/ చిన్న రౌడీ 'బ్లేడు',/ ఇవాళ/ ఇంటింటికీ చేతులు జోడించి/ ఎన్నికల్లో మెరిసిన ఎమ్మెల్యే 'కత్తి',/ రేపు/ అరాచకీయాల్లో ఆరితేరి/ కాగల మంత్రి 'గండ్ర గొడ్డలి" అని. ఈ మాటల్లో నిజమెంత ఉందో మనకు తెలిసిన నాయకుడి ఎవరి చరిత్రయినా పరిశీలిస్తే తెలుస్తుంది. ఈ దేశంలోని ప్రజాస్వామ్యానికి ఆయన ఇచ్చిన కవితారూపం ఇలా ఉంది. "స్వయంగా శవాలే/ రాబందుల వద్దకి/ నడిచొస్తుంటే/ అంతకంతకూ/ పెరుగుతున్న/ అజ్ఞానపర్వతం/ చిన్న బ్యాలెట్ పెట్టెలో ఇమిడిపోతే/ మళ్ళీ/ కోటీశ్వరుడి పుట్టలోంచి/ బుసకొట్టేదే/ ఈ దేశపు 'ప్రజాస్వామ్యం" అన్నాడు. పీక్కు తినండి అని దేశాన్ని ఓటర్లే అప్పగిస్తున్నారనే వేదన ఇందులో ఉంది. ప్రజల ఆశలను, ఆకాంక్షలను నిజం చేయని చట్టసభలను "సగటు మనిషి ఓట్ల విత్తనాలు/ మొలకెత్తని బంజరు భూములు" అన్నాడు. ప్రజల సొమ్ము పాలకులకు ఎంత అందుబాటులో ఉందో చెప్పడానికి "కాసుకో కోసుకో రాజకీయమా/ ప్రజలు పనస తొనలు మీరు కత్తిమొనలు" అని రాశాడు.

ఓటరులో విచక్షణ కోరుతూ "పార్టీ ప్రచారాల/ నిలువెత్తు అలల/ సంద్రంలో ఓటు/ ఊగిసలాడే బోటు" అని, "గుర్తుంచుకో/ మనమేసే ఓటే వాడికి ఆక్సిజెన్ లేదా.. ఆక్సిడెంట్" అని జాగ్రత్తలు చెప్పాడు. ఓట్ల ద్వారా మారని ప్రభుత్వాల వైఖరిని ఉద్దేశించి "ఉండబట్టలేక/ ఓటేస్తే/ ఉన్నబట్టా/ లాక్కున్నట్లు.." అన్నాడు. పాలకులను పిల్లలకు పాలిచ్చే తల్లులతో గొప్పగా పోల్చుతూ "పాలిచ్చే తల్లే/ పీక నులుమబోతే/ పాపకి దిక్కెవరు/ పాలించే ప్రభువే/ పీడిస్తూ పోతే/ ప్రజలకు చుక్కెదురు" అని మాతృత్వ గుణాన్ని చెప్పాడు. చివరకు "రైళ్లయినా/ రాజకీయాలైనా/ పట్టాలు తప్పితే/ ఎప్పుడూ/ జనానికే/ జీవన్మరణ సమస్య" అనేది అసలు సత్యం. రోజులు మారాయి, రైతు బాగున్నాడు, ఆడవారికి రక్షణ ఉంది, యువత ఉద్యోగాలకు కొరత లేదు అని జనం ఒప్పుకొనే దాకా అలిశెట్టి అక్షరం 'చివరి చరణం' కాబోదు.

# పురుషుల్లో సంతాన భాగ్యానికి అవరోధాలు ఇవి..!

### జీవనశైలి, ఆహార అలవాట్ల ప్రభావం కీలకం

### రోజువారీ వ్యాయామం చేయడం వల్ల మంచి ఫలితం

### ఒత్తిడి, అధిక, తక్కువ బరువు లేకుండా చూసుకోవాలి



కొత్తగా పెళ్లయిన వారు, పిల్లల కోసం ప్లాన్ చేసుకుంటున్న వారు తమ లైంగిక ఆరోగ్యం గురించి ముందుగా సమగ్రంగా తెలుసుకోవడం మంచిది. గతంతో పోలిస్తే సంతాన సాఫల్యత సామర్థ్యం గణనీయంగా తగ్గుతూ వస్తోంది. కొందరికి పెళ్లయిన వెంటనే సంతానం కలుగుతుంటే, కొందరు ఏళ్ల తరబడి వేచి చూడాల్సి వస్తుంది. దీనికి ఎన్నో కారణాలు ఉండి ఉండొచ్చు. ముఖ్యంగా నేటి జీవనశైలి, ఆహారం అలవాట్లు ప్రధాన కారణంగా ఉంటున్నాయి. పురుషుల్లో సంతాన భాగ్యానికి అడ్డు పడుతున్న అంశాల గురించి ఇక్కడ చూద్దాం.

**ఆరోగ్యకరమైన జీవనశైలి**

పురుషుల్లో వీర్యకణాలు ఆరోగ్యంగా, చురుగ్గా ఉన్నప్పుడే సంతాన సాఫల్యత అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. వీర్యం నాణ్యతపై జీవనశైలి ప్రభావం ఉంటుంది. అందుకని పోషకాహారం, సమతులాహారం, తగినంత నీరు తీసుకోవాలి. మద్యపానం, పొగతాగడం, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి.

**ఒత్తిడి:** తీవ్ర ఒత్తిడి కూడా సంతానానికి అడ్డుగోడగా వ్యవహరిస్తుంది. హార్మోన్ల ఉత్పత్తి, వీర్య ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. వ్యాయామం, మెడిటేషన్, యోగా ద్వారా ఒత్తిడిని తొలగించుకోవచ్చు. మనసుకు ఉల్లాసాన్నిచ్చే వ్యాపకాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.

**బరువు**

శరీర బరువు కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అధిక బరువు, అదే సమయంలో తక్కువ బరువు ఉండకూడదు. ఈ విషయంలో న్యూట్రిషనిస్ట్ సలహా తీసుకోవడం మంచిది.

**కాలుష్యం**

పర్యావరణ కాలుష్య ప్రభావం కూడా సంతాన సాఫల్యతపై ఉంటుంది. అధిక వేడికి ఎక్కువ సమయం పాటు గురికాకుండా చూసుకోవాలి. పురుగు మందులు, మెటల్స్ ప్రభావం పడకుండా జాగ్రత్త పడాలి. గాలి కాలుష్యం ప్రభావం తగ్గించుకునేందుకు అధిక రక్షణనిచ్చే ఫేస్ మాస్క్ వాడాలి.


**వ్యాయామాలు:** క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయడం వల్ల జీవక్రియలు మెరుగ్గా ఉంటాయి. లైంగిక సామర్థ్యం కూడా పెరుగుతుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోవడమే కాకుండా, వ్యాధి నిరోధక శక్తి బలపడుతుంది. ఇది కూడా సంతాన సాఫల్యతను మెరుగుపరుస్తుంది. దీనికితోడు వైద్యుల దగ్గరకు వెళ్లి ఏవైనా అవరోధాలు ఉన్నాయేమో నిర్ధారించుకోవాలి.

# మధ్యాహ్నం తిన్న వెంటనే నిద్ర వస్తోందా..? ఇలా చేస్తే చాలు!

### ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడం మంచిది కాదు

### తీసుకునే ఆహారంలో మార్పులు చేసుకోవాలి

### హెవీగా తినకుండా, పీచుకు ప్రాధాన్యం ఇవ్వాలి



ఉదయం టిఫిన్ చేసిన తర్వాత ఉద్యోగ, వృత్తి, వ్యాపార జీవితం మొదలవుతుంది. మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాత నుంచి కడుపులో ఆకలి అనిపిస్తుంటుంది. దీంతో లంచ్ చేసే సమయం కోసం మనసు ఎదురు చూస్తుంటుంది. తీరా లంచ్ సమయం రాగానే కడుపునిండా తినేస్తాం. ఇక ఆ తర్వాత నుంచి నిద్ర పాట్లు మొదలవుతుంటాయి. కళ్లు మూతలు పడుతుంటాయి. సాధారణంగా ఎక్కువ మందికి ఇలాంటి అనుభవమే ఎదురవుతుంటుంది. అలా కొంత సమయం పాటు నిద్ర వేధిస్తుంటుంది.

తిన్న తర్వాత తిరిగి ఉత్సాహంగా పనిచేసుకునేట్టు ఉండాలి కానీ, ఈ నిద్ర గొడవ ఏంటిరా బాబూ? అని బాధపడే వారుంటారు. తిన్న తర్వాత నిద్ర వస్తుంటే దీన్ని పోస్ట్ ప్రాండియల్ సోమ్నోలెన్స్ అంటారు. అంటే ఫుడ్ కోమాగా దీన్ని చెబుతారు. ఎందుకని ఇది వస్తుంటుంది? దీనికి కారణాన్ని పరిశీలిస్తే శరీరం తిన్న తర్వాత మరింత సెరటోనిన్ ను ఉత్పత్తి చేస్తున్నట్టు పరిశోధనల్లో తేలింది. సెరటోనిన్ అనేది న్యూరోట్రాన్స్ మీటర్. నిద్ర, మూడ్ ను ఇది ప్రభావితం చేస్తుంటుంది. తిన్న తర్వాత ఇలా నిద్ర రావడం అన్నది అనారోగ్యం ఏమీ కాదు. కాకపోతే తిన్న తర్వాత పని చేయాల్సి ఉంటే పెద్ద అడ్డంకిగా మారుతుంది. దీన్ని అధిగమించేందుకు కొన్ని మార్గాలు ఉన్నాయి.

**పరిమాణం**

లంచ్ లో భాగంగా తీసుకునే ఆహార పరిమాణంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. ముఖ్యంగా హెవీగా (అధికంగా) తినకూడదు. సరిపడానే తినాలి. కొంత వెలితిగా తింటే మరీ మంచిది. పనిచేస్తూ అస్సలే తినొద్దు. దీనివల్ల ఎంత తింటున్నామన్నది పట్టింపు ఉండదు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ ను మిస్ చేసుకోవద్దు. ఉదయం ఏమీ తినకపోయినా, మధ్యాహ్నం ఎక్కువగా తినాల్సి వస్తుంది. దాంతో నిద్ర ముంచెత్తుతుంది.

**మెనూ**

ఆహారంలో భాగంగా ఏమి తింటున్నామనేది కూడా ముఖ్యమే. ప్రొటీన్, కార్బోహైడ్రేట్స్ తో పోలిస్తే ఫ్యాట్ ఎక్కువగా ఉంటే దాన్ని జీర్ణం చేసుకోవడానికి శ్రమ పడాల్సి వస్తుంది. కనుక లంచ్ లో భాగంగా అధిక కొవ్వుతో ఉండే వాటికి దూరంగా ఉండాలి. ఇక అధిక కార్బోహైడ్రేట్స్ ఉన్న ఆహారంతోనూ ఇదే సమస్య ఎదురవుతుంది. కనుక పీచుతో కూడిన సమతులాహారం, పండ్లు, కూరగాయలతో కలిపి తీసుకోవాలి.

ముడి ధాన్యాలు మంచివి. పీచుతో ఉన్న వాటి వల్ల తిన్న వెంటనే రక్తంలోకి గ్లూకోజ్ ఒకేసారి విడుదల కాదు. లంచ్ లో భాగంగా షుగర్ తో కూడిన డ్రింక్స్ ను తాగొద్దు. వాటివల్ల కూడా రక్తంలో గ్లూకోజ్ పెరిగిపోతుంది. లంచ్ కు ముందు ఆల్కహాల్ ను సైతం తీసుకోవద్దన్నది నిపుణుల సూచన. లంచ్ ను ఎప్పుడూ బయట తినడం కాకుండా, ఇంటి ఆహారాన్నే తీసుకోవాలి.

**రాత్రి నిద్ర**

ఇక రాత్రి మంచి నిద్రపోయేలా జీవన చర్యల్లో మార్పు చేసుకుంటే, అప్పుడు కూడా మధ్యాహ్నం తిన్న తర్వాత నిద్ర వచ్చే సమస్య కనిపించదు. రాత్రి నిద్ర మంచిగా పోవడం వల్ల హార్మోన్ల విడుదల చక్కగా ఉంటుంది. జీవక్రియలు చురుగ్గా మారతాయి. దాంతో మధ్యాహ్నం నిద్ర సమస్య ఉండదు. నిద్ర లేమి వల్ల శరీరంలో గ్రెలిన్ పెరిగిపోతుంది. ఈ హార్మోన్ మెదడుకి బాగా ఆకలితో ఉన్నట్టు సంకేతాలు పంపిస్తుంది.

**మధుమేహం ఉన్నా అంతే..**

ఇక తిన్న వెంటనే నిద్ర కుమ్మేస్తుంటే, ఆహారంలో మార్పులు చేసుకున్న తర్వాత కూడా ఇందులో మార్పు లేకపోతే.. అప్పుడు మధుమేహం ఉందేమో ఓసారి పరీక్షలు చేయించుకోవాలి.

# ఫ్రెండ్ కి అన్యాయం చేసిన గురూజీ..!



స్టార్ డైరెక్టర్ త్రివిక్రం శ్రీనివాస్ మహేష్ తో చేసిన గుంటూరు కారం సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సంక్రాంతి సీజన్ లో ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా వచ్చిన గుంటూరు కారం మూవీ టాక్ ఎలా ఉన్నా ఓవరాల్ గా మహేష్ బాబు వన్ మ్యాన్ షో తో ఫ్యాన్స్ ఖుషి అవుతున్నారు. అయితే ఈ సినిమా చూసిన ఆడియన్స్ త్రివిక్రం తన ఫ్రెండ్ కి అన్యాయం చేశాడని చెప్పుకుంటున్నారు. అదేంటి అంటే త్రివిక్రం ఫ్రెండ్ సునీల్ ఈ సినిమాలో ఉన్నాడని తెలిసిందే. త్రివిక్రం సినిమాల్లో సునీల్ కి మంచి పాత్ర దొరుకుతుందని అందరు భావిస్తారు. కానీ గుంటూరు కారం లో సునీల్ ని కేవలం ఒక్క సీన్ లో వాడాడు గురూజీ.

గుంటూరు కారం సినిమా స్టార్టింగ్ లోనే జగపతి బాబు బ్రదర్ పాత్రలో సునీల్ కనిపించాడు. ఆ పాత్రని అక్కడే ఎండ్ చేశాడు. సునీల్ ని అలాంటి చిన్న పాత్రకు తీసుకోవాలన్న ఆలోచన ఎందుకొచ్చిందో కానీ త్రివిక్రం ఎంపికపై విమర్శలు వస్తున్నాయి. తన సినిమాలో తన ఫ్రెండ్ ని భాగం చేయాలని అలా చిన్న పాత్రలో సునీల్ కి ఛాన్స్ ఇచ్చి ఉండొచ్చు కానీ ఈమధ్య తెలుగుతో పాటు తమిళంలో కూడా వరుస సినిమాలు చేస్తూ అదరగొడుతున్న సునీల్ ని ఇలా ఒక్క చిన్న సీన్ కోసం వాడటం మాత్రం నిరుత్సాహ పరుస్తుంది.

త్రివిక్రం మహేష్ కలిసి చేసిన అతడు సినిమాలో సునీల్ కి మంచి పాత్ర ఇచ్చాడు.. ఖలేజా సినిమాలో కూడా టీవీ ఛానెల్ ఉద్యోగిగా సునీల్ నటించాడు. ఆ రెండు సినిమాల్లో సునీల్ మార్క్ కామెడీ పండించడానికి ప్రయత్నించాడు. అయితే గుంటూరు కారం లో మొదటి సీన్ లోనే సునీల్ కనిపించే సరికి ఫ్రెండ్ కి మళ్లీ త్రివిక్రం బూస్టింగ్ ఇచ్చాడని అనుకోగా ఆ వెంటనే అతని పాత్రని ముగించేస్తాడు. ఆ తర్వాత ఆ పాత్రకు వెయిట్ కూడా ఉండేలా చేయలేదు.

సునీల్ హీరోగా చేసి ఆ ప్రయత్నాలు విరమించుకున్నాక మళ్లీ కమెడియన్ గా కొనసాగించాలి అనుకున్నప్పుడు త్రివిక్రం ఛాన్స్ ఇస్తూ వచ్చాడు. అయితే ఈమధ్య సునీల్ విలన్ గా ఇంప్రెస్ చేస్తున్న టైం లో సునీల్ ని ఆ యాంగిల్ లో వాడుకుంటే బాగుండేదని ఆడియన్స్ అభిప్రాయపడుతున్నారు. గుంటూరు కారం సినిమాలో సునీల్ రోల్ ఇలా వచ్చి అలా వెళ్లడం పట్ల సునీల్ ఫ్యాన్స్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అసలు లేకపోయినా బాగుండేది కానీ సునీల్ ని ఇలా చిన్న పాత్రకు తీసుకుని త్రివిక్రం తప్పు చేశాడని అంటున్నారు ఆడియన్స్.


## నేహా మాలిక్ వంపులను భారీగా ప్రదర్శిస్తుంది



## డింపుల్ హయాతీ యొక్క ట్రెండీ మరియు స్టైలిష్ లుక్స్



## లవ్ లో ఫెయిలైతే ఐస్ క్రీమ్ తినాలా?



బాలీవుడ్ నటుడు చుంకీపాండే వారసురాలిగా తెరంగేట్రం చేసిన అనన్యా పాండే గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు 'లైగర్' సినిమాతో టాలీవుడ్ లో నూ లాంచ్ అయిన సంగతి తెలిసిందే. కానీ తొలి పరాజయంతోనే సొగసరి మళ్లీ ముంబైకి తిరిగెళ్లిపోయింది. అక్కడే సినిమాలు చేసుకుంటూ బిజీ అవుతుంది. ఇక ఈ భామ ఎఫైర్ల గురించి తెలిసిందే. కెరీర్ ఆరంభంలో ఇషాన్ కట్టర్ తో ఏ రేంజ్ లో ప్రేమా పాఠాల్లో బిజీ అయిందో తెలిసిందే. పబ్ లు పార్టీలు..వెకేషన్లు అంటూ ఈ జంట తిరగని చోటు లేదు. చిక్కని కెమెరా లేదు. ఇద్దరి లవ్ లో సీరియస్ నెస్ చూసి పెళ్లి పీటలెక్కడం ఖాయమనుకున్నారంతా. కానీ ఇంతలోనే సీన్ రివర్స్ అయింది. అతగాడితో చెడింది. దీంతో కొన్నాళ్ల పాటు ప్రేమకు దూరంగా ఉన్న అమ్మడు మళ్లీ ఆదిత్య రాయ్ కపూర్ తో కొత్త ప్రేమకి తెర తీసిన సంగతి తెలిసిందే. ఇద్దరి మధ్య బాండింగ్ ఇప్పుడు పాలు-నీళ్లలా బలపడింది. ఒకరంటే ఒకరు విడిచి ఉండలేకపోతున్నారు. ఇప్పటికే ఇద్దరికీ సంబంధించిన పార్టీ వీడియో లు.. ప్రయివేట్ ఫోటోలు నెట్టింట చక్కర్లు కొట్టిన సందర్భాలెన్నో. మరి ఈ ప్రేమ ఎంతవరకూ వెళ్తుంది? పెళ్లి పీటలెక్కిస్తారా? అన్నది తెలియాలి. తాజాగా ఈ బ్యూటీ ప్రేమలో వైఫల్యం గురించి..అందులో పెయిన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇటీవలే ఆమె నటించిన 'ఖో గయే హమ్ కహీ' మంచి విజయం సాధించడంతో అనన్యా పాండే మీడియాని చుట్టేసి రౌండ్లు వేస్తోంది. దీనిలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో.. 'ప్రేమలో విఫలమైతే బయట పడేందుకు ప్రయత్నించాలి. అలాగే ఉండిపోతే పరిస్థితులు దారుణంగా ఉంటాయి. ఎంతైనా మనసుకు తగిలిన గాయాన్ని తొందరగా మర్చిపోలేం. బయట పడటం కష్టమైనే పనే. కానీ గుండె నిండా ధైర్యాన్ని నింపుకోవాలి. మనసు మరోప నిపై లగ్నం చేయాలి. వైఫల్యం మనసులోకి రానివ్వకూడదు. అందుకోసం నేను అయితే ఆ టైమ్ లో ఐస్ క్రీమ్స్ తింటూ.. అర్జిత్ సింగ్.. ఆషిక్-2 సినిమా పాటలు వింటూ గడిపాను' అంది.